SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	పోస్టుద్వారా రు. పై	విలుంటుద్వారా రు. పై.
1 సంవత్సరము	62–00	44–00
6 నెలలు	31–00	22–00
3 నెలలు	15–50	11–00
1 నెల	5–25	3–75

మేనేజరు, ఆంధ్రపత్రిక.

Regd. H. NO. 506 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 201

విజయవాడ, శుక్రవారం 25-10-1968 THE ANDHRA PATRIKA వెలయం *** 6 పుటలు : 12 పైసలు

కె. వి. రావు గారి ఆయుర్వేద మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

నెల్లూరు-ఒంగోలుమధ్యతీరానికి నేడే తుఫాను తాకిడి ప్రమాదం

వాతావరణపరిశోధక సంస్థవారి హెచ్చరిక

శ్రీకాకుళంనుంచి మద్రాసు వరకు పెనుగాలి భారీ వర్షాలు

కృష్ణా, గుంటూరు, నెల్లూరుజిల్లాలపల్లపుతీర ప్రాంతాల్లో సముద్ర జలాలముంపు సూచన

మద్రాసు, అక్టోబర్ 24:

ఒంగోలు - నెల్లూరు మధ్యగల తీరప్రాంతం నేటిరాత్రి తుఫాను తాకిడి ప్రమాదానికి గురికావచ్చునని, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని పల్లపు ప్రాంతాలు సముద్రపు నీటిముంపుకు గురయే ప్రమాదం కూడా ఉందని వాతావరణ పరిశోధనా కేంద్రం నేడు ప్రకటించింది.

బంగాళాఖాతంలో వెంటేగుతున్న తుఫాను నేటిరాత్రి ఒంగోలు—నెల్లూరు మధ్యన తీరాన్ని దాటవచ్చునని మీనంబాకం పరిశోధనా కేంద్రంవారు ప్రత్యేక ప్రకటన చేశారు.

మద్రాసుకు తూర్పున ఆగ్నేయదిశలోను 200 కి.మీ. మీటర్ల దూరంలో బంగాళాఖాతంలో నేటి ఉదయం 8—30 గంటలకు తుఫాను కేంద్రీకృతమై ఉంది. అది ఉత్తరంగా వాయవ్యంగా ప్రయాణంచేసి నేటిరాత్రి నెల్లూరు—ఒంగోలు మధ్య తీరాన్ని దాటవచ్చు.

దీని ప్రభావంవల్ల వెంగల్పట్టు, గుంటూరు, నెల్లూరు కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఉరుకు, శనివారాలు గంటకు నూరు కిలోమీటర్ల వేగంతోగాలి వీయవచ్చు. సముద్రతీరం కల్లోలితంగా ఉంటుంది. తుఫాను తీరాన్ని దాటే సరుణంలో నెల్లూరు, కృష్ణా, గుంటూరు జిల్లాలలో పల్లపు తీర ప్రాంతాలు అలల ముంపుకు గురయే ప్రమాదంఉంది.

దక్షిణ ఆర్కాట్, పాండిచ్చేరి, శ్రీకాకుళం, విశాఖపట్నం, తెలంగాణా ప్రాంతాలలో చెదురు మదురు వానలుగాని భారీ వర్షాలుగాని కురియవచ్చు.

చంగల్పట్టు జిల్లాకు దక్షిణాన తూర్పు తీరంలో 40 కిలో మీటర్లలతో గాలి వీయవచ్చు.

రాగల 24 గంటలలోను మద్రాసులో భారీ వర్షాలు కురియవచ్చు.

ఉల్లిచేసే మేలు...

న్యూఢిల్లీ, అక్టోబరు 24: రోజుకొక ఉల్లిపాయతింటే దంత వ్యాధులుసోకవు!

ఉల్లిపాయలోగల కొన్ని పదార్థాలు దంతక్షయాన్ని, వివిధ దంత వ్యాధులను కలిగించే సూక్ష్మజీవులను నాశనం చేయగలవని యిటీవల జరిగిన పరిశోధనల్లో వెల్లడయింది.

ఈ పరిశోధనను సోవియట్ శాస్త్రవేత్త శ్రీ బి. పి. టోకిన్ నిర్వహించారు. ఒక ఉల్లిపాయను మూడు నిముషాల సేపు నమిలితే నోటిలోని సూక్ష్మజీవులన్నీ నాశనమై పోతాయని ఆయన చెప్పారు. (యు. ఎన్. ఐ.)

రాష్ట్రీ అమ్మకం పన్ను చట్టం

11 వ సెక్షను రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టు తీర్పు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 24: ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకంపన్ను చట్టం (1968 5వ చట్టం) పరిధిలో సవరించబడిన రీతిలోని 11వ సెక్షను రాజ్యాంగ విరుద్ధమనీ, రాజ్యాంగంలోని 14వ అధికరణానికి వ్యతిరేకమని, నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి న్యాయమూర్తి శ్రీ పార్థసారథి తీర్పునిచ్చారు.

తాడేపల్లిగూడెం, అనకాపల్లి తదితర స్థలాలకు చెందిన కమీషన్ ఏజెంట్లు పెట్టుకొన్న ఒక వరుస రిట్‌పిటిషన్‌లను అనుమతిస్తూ తీర్పు యిచ్చిన సందర్భంలో న్యాయమూర్తులు పై విధంగా వ్యాఖ్యానించారు. కొత్త చట్టం క్రింద ఏజంటు డీలర్లకు వ్యతిరేకంగా విక్రయ చూపబడిందని రు: 10 వేలకు తోడు టర్నోవరుగల ప్రిన్సిపల్ వ్యాపారస్థులకు పన్ను లేకుండాపున్న ఏజంట్లు పన్ను చెల్లించ వలసిన విధి ఏర్పడినదని అధికంగా ఒకే లావాదేవీలో ప్రిన్సిపల్ వ్యాపారస్థునకు, ఏజంటుకు మధ్య విక్రయ చూపబడిందని న్యాయమూర్తులు తమ తీర్పులో పేర్కొన్నారు. సవరింపబడిన సెక్షను ప్రకారంగా కూడా ఏజంటుకు ప్రిన్సిపల్ వ్యాపారస్థుని ప్రతినిధిగా మాత్రమే బాధ్యత వున్నదిగాని, ప్రత్యేకమైన బాధ్యత కాదు.

అందుచేత 11వ సెక్షన్‌లను రాజ్యాంగంలో 14వ అధికరణానికి విరుద్ధం అని న్యాయమూర్తులు పేర్కొన్నారు.

రాజ్యాంగంలోని 7వ షెడ్యూలులో 2వ జాబితాలోని 54వ ఎంట్రీకింద రాష్ట్రాలు శాసన సభలకుపై 11వ సెక్షనుకు సంబంధించిన శాసనం చేసే అధికారం లేదని పిటీషనరుల తరపున చేయబడిన వాదనను మాత్రం న్యాయమూర్తులు త్రోసిపుచ్చారు.

ఎన్. జి. వోల ఉద్యమం :

సచివాలయం వద్ద నిరాహారదీక్ష

శ్రీరాములు ప్రభృతులచే ప్రారంభం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 24

ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ సంఘ అధ్యక్షులు శ్రీ ఎస్. శ్రీరాములు, పట్టణ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు శ్రీ ఎస్. రాజగోపాల్, రాష్ట్ర సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ గోవిందరాజులు మరో ఏడుగురు యువకులు ఉదయం రాష్ట్ర సచివాలయం ఎదుట నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఉద్యోగులను సాధించే ప్రభుత్వ విధానానికి అసమ్మతి తెలుపడానికి, ఉద్యోగులను తీసివేసే కార్యక్రమానికి నిరసన తెలుపటానికి వీరు నిరాహార దీక్ష ప్రారంభించారు. రేపు ఉదయం ఎనిమిది గంటలకు ఈ దీక్ష ముగిస్తారు.

మూడు రోజులు వరుసలుగా ఈ కార్యక్రమం వంటలవారీ రోజుకు 10 మంది చొప్పున జరుపుతారు. ప్రతిజిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట గూడ ఇటువంటి కార్యక్రమమే కొనసాగుతుందని శ్రీ శ్రీరాములు తెలియజేశారు.

శాసన సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు ఈ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ సి. వి. కె. రావు, శ్రీ వి. బి. రాఘవాచారి (ఎం. ఎల్. సి.) శాసన మండలి సభ్యుడు శ్రీ వి. రామారావు, కార్మిక సంఘాల ప్రతినిధులు శ్రీ అమ్లాకరాప్, శ్రీ మహేంద్ర ఉద్యోగుల కోర్కెలను బలపరుస్తూ మాట్లాడారు.

శ్రీ శ్రీరాములు ప్రసంగిస్తూ ఉద్యోగుల పోరాటానికి ఇది నాందిమాత్రమేనని ప్రభుత్వం ఉద్యోగులను తీసివేసే కార్యక్రమం, సాధించే విధానం ఒదిలిపెట్టేవరకు ఈ పోరాటం సాగుతుందని అన్నారు.

తీసివేసిన వారికి మళ్లీ ఉద్యోగాలు ఇవ్వాలనీ, శ్రీ శ్రీరాములు డిప్యూటేషన్ కొనసాగాలనీ, శ్రీ రాజగోపాలును హైదరాబాద్‌లోనే వుంచాలనీ, ఉద్యోగుల కార్యవర్గ సంఘ సభ్యుల బదిలీలను ఆపుచేయాలనీ ఉద్యోగుల సంఘంవారు కోరుతున్నారు. దరఖాస్తు అదుపులో పెట్టాలని హైదరాబాద్‌లో పూర్తి రేషన్ ప్రవేశపెట్టాలనీ బస్సు టికెట్లకు ఇది వరకు వుండే సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగుల సంఘం వారు కోరుతున్నారు.

విజయవాడ సబ్‌కలెక్టరు కార్యాలయం ముందు

విజయవాడ, అక్టోబర్ 24: 14 మంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు ఈరోజు ఉదయం ఇక్కడ సబ్‌కలెక్టరు కార్యాలయం ముందు 24 గంటల నిరాహారదీక్ష ప్రారంభించారు. ఈ దీక్షా కార్యక్రమం మూడు రోజులపాటు జరుగుతుందని రాష్ట్రప్రభుత్వోద్యోగుల ప్రతినిధి తెలియచేశారు.

అగ్నిప్రమాదం

టెల్ అవీవ్‌లో దుర్ఘటన

టెల్‌అవీవ్, అక్టోబరు 24: ఇక్కడ అంతర్జాతీయ విమానాశ్రయం అయిన లాడ్ విమానాశ్రయంలో పెద్ద అగ్ని ప్రమాదం సంభవించింది. అయితే విమానాలు దిగే మార్గం ఇంకా ప్రమాదానికి లోనుకాలేదు. గురికాలేదు అని తెలుస్తోంది. విదేశాంగ మంత్రి అబ్బాయిచెన్ విమానం రావున్న తరుణంలో ఈ అగ్ని ప్రమాదం సంభవించింది. కారణం తెలియదు.

వియత్నాంలో యుద్ధవిరమణ

అమెరికా రష్యా సహాయం కోరే అవకాశాలు

వాషింగ్టన్, అక్టోబరు 24 : వియత్నాంలో బాంబుదాడి నిరవధికం అమెరికా రష్యా సహాయాన్ని కోరే అవకాశాలున్నాయని ఇక్కడ రెండురోజులుగా వూహాగానాలు చెలరేగాయి.

గత 5 రోజులలోను అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ రష్యా రాయబారితో రెండు పర్యాయాలు చర్చలు జరిపారు. ఈ విషయం గత రాత్రి ఇక్కడ వెల్లడైంది.

గత శనివారంనాడు మొదటిసారి శ్రీ రస్క్ రష్యా రాయబారి శ్రీ అనటోలీ డ్రీబ్రిన్‌ను కలుసుకున్నారు. తిరిగి సోమవారంరాత్రి సంభాషణ జరిపారు. అయితే ఈ రెండు సమావేశాలలోను యేమి చర్చించబడినదీ అధికారి ప్రతినిధి వెల్లడించటానికి [illegible]

ఉపప్రధాని చే జల్పాయ్‌గురి సందర్శన

సిలిగురి, అక్టోబరు 24 : అక్టోబరు నాలుగవ తేదీన తీస్తానది వరదల ఫలితంగా దాదాపు నేలమట్టమైపోయిన జల్పాయిగురి పట్టణాన్ని నేటి ఉదయం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సందర్శించారు.

ఉత్తర బెంగాల్‌లో వరదలు, పుట్టెళ్లలు విరిగిపడడం మూలంగా దెబ్బతిన్న జల్పాయిగురి, కూచ్‌బిహార్, డార్జిలింగ్ జిల్లాలను విమానం మీదనుంచి, ప్రత్యక్షంగాను చూడడానికిగాను ఆమె ఆంతకు ముందు విమానంలో బొంబాయినుంచి బాగ్‌డోగ్రా వచ్చారు.

ఆమెవెంట పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ ధర్మవీర్, పౌర, ఉన్నతాధికారులు ఉన్నారు

అగ్రరాజ్యాలు వీటో హక్కు త్యజించాలి

ఉపప్రధాని సూచన : కూటములులేకుంటే యుద్ధాలు ఉండబోవని వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 24:

శక్తివంతమైన దేశాలు ఐక్యరాజ్యసమితిలో తమ వీటో అధికారాన్ని వదులుకోడానికి సిద్ధపడాలని, ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడు సూచించారు.

ఐక్యరాజ్య సమితి దినోత్సవం సందర్భంగా నేడిక్కడ జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ 'ప్రపంచంలో కూటములు అనేవి లేక పోతే యుద్ధాలు వుండవు'ని ఆయన ప్రకటించారు.

కూటములను గురించి పట్టించుకోకుండా అణ్వస్త్రశుద్ధిగల దేశాల మెజారిటీతో అన్ని సమస్యలు పరిష్కారమైతే శాంతి సాధనలో సమితిపాత్ర బలపడగలదనడంలో తమకెట్టి సందేహం లేదని ఉపప్రధాని పేర్కొన్నారు.

ఐక్యరాజ్య సమితిలో భారత్ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ ప్రపంచంలో శాశ్వత సుస్థిర శాంతిద్వారా ప్రగతి సాధించాలన్న ఐక్య రాజ్య సమితి లక్ష్యాన్ని సాధించేందుకు భారత్‌తన విబంధవిధానాన్ని రూపొందించు కొన్నదని ఆయన చెప్పారు

వీటోహక్కునే అంతమొందించాలని తాము విజ్ఞప్తిచేస్తే అది అర్థవంతంగా వుండదని అగ్రదేశాలే దానిని వదలు కొనడానికి సిద్ధపడాలని, యితరులువారిని ఆ విధంగా కోరడం కొసగాలని ఆయన అన్నారు.

శాంతిపట్ల ప్రేమవల్లగాక, ఆధునిక మారణాయుధాలవల్ల గెలుపొందినవారు వోపోయిన వారుకూడా నశించి పోతారన్న భయంతో ప్రపంచ ప్రజలు శాంతికోరుతున్నారని మనిషి మనస్సులో శాంతిపట్ల ప్రేమను పాదుకొల్పాలని ఆయన చెప్పారు.

శాంతి సంస్థాపనలో శక్తివంతమైన దేశాల 'బాధ్యత'ను సమితివారిచే గుర్తింపజేసినప్పుడే సమితి కార్యక్రమాలు ఫలప్రదం కాగలవని ఆయన అన్నారు. చిన్నదేశాలు యితరులను శాంతివధానికి బలవంతంగా మళ్లించజాలమని ఆయన చెప్పారు.

బలహీన దేశాలకు సహాయ పడే బాధ్యతను మరిన్ని సంపన్న దేశాలచే గుర్తింపజేస్తే సమితి గొప్ప పురోగామి చర్య గైకొన్నట్లవుతుందని ఆయన తెలిపారు.

తమకు అణుకూలంగా లేనప్పుడు సమితిని నిమర్శించే ధోరణి కొన్ని దేశాలలో వుంటున్నదని, సమస్యల పరిష్కారంలో 'సామూహిక విజ్ఞత' కోసం ప్రయత్నిస్తున్న సమితి పాత్ర విషయంలో అదినరైన తత్వంకాదని ఆయన

(మిగతా 2వ పేజీలో)

ముల్కీ నిబంధనల వ్యవధి పొడిగింపు

రాష్ట్ర మంత్రివర్గం సిఫార్సుకు

కొందరి సంతృప్తి : కొందరి నిస్పృహ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 24:

ఉద్యోగుల విషయంలో ముల్కీ నిబంధనలు మరో 5 ఏండ్లపాటు పొడిగించాలని భారత ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సుచేయాలని నిన్న చేసిన నిర్ణయానికి కొందరు ఉద్యోగులు హర్షాన్ని, మరికొందరు ఉద్యోగులు నిస్పృహను వెలిబుచ్చారు.

తెలంగాణా ఎన్. జి. వోల సంఘం అధ్యక్షులు శ్రీ కె. ఆర్. అమోస్ ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ముఖ్యంగా ముఖ్యమంత్రిని ప్రశంసిస్తూ వారి మానవ కారుణ్యతాదృష్టికి కృతజ్ఞతను వెల్లడించారు. 1956లో ఏర్పడిన కారణం ఆమోదం తెలిపినట్టే ఈ ఉద్యోగుల జీవితా నమిష్టిగా తయారు కావడానికి కూడా తాము సరి సమముఖమేనని కాకపోతే వెనుకబడిన తెలంగాణా వారి పరిస్థితిని గుర్తించి వారికి తాత్కాలికంగా తాము రక్షణలు కొనసాగించమని కోరినప్పుడు సరి అందరు ప్రభుత్వం ఆమోదించి నందుకు సంతోషిస్తున్నామని చెప్పారు.

అసలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ నివాసాలకు సంబంధించిన నిబంధనలను ఇంకా కొనసాగించే అవసరం తగినంత వున్నదా అని కేంద్రప్రభుత్వం పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగింది.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు ఆంధ్రప్రదేశ్‌గా కలసిపోయి పుష్కరం గడుస్తున్నా ఉద్యోగుల విషయంలో మరుకు విద్యా విషయాల్లో సహితం ఈ వేర్పాటు ఆలోచనలు పుండడం మంచిది కాదనే అభిప్రాయం ఉభయ ప్రాంతాలలో కూడా యావదాబాలుల మనస్సును బాధిస్తూ వచ్చింది. అయితే కొందరు రాజకీయ నేతలు తెలంగాణా ఉద్యోగ సంఘ ప్రతినిధుల చొరవతో 5 ఏళ్ళపాటు కొనసాగించాలని ఆందోళన చేస్తూ వచ్చినందున, ఈ నిబంధనలు మరొక 5 ఏళ్ళు పొడిగించడం అవసరం లేదు అనే అభిప్రాయం ముఖ్యమంత్రికి ఇతరులకు వున్నా రాజకీయవేత్తలు, ఆందోళనకారులకు ఆ అవసరం ఇష్టాలు అనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం చేసినట్లు కనిపిస్తోంది.

ఈ నిబంధనలు మరి లయపేళ్ళపాటు పొడిగించడం స్వార్థపరులకు అన్న ఎవరికీ లాభించేదికాదని కొద్ది రోజుల క్రితమే ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఒల సంఘం అధ్యక్షులు శ్రీ

(మిగతా 2వ పేజీలో)

భారత్‌కు 10 వాణిజ్య నౌకల విక్రయం

రుమేనియా సమ్మతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 24: 1971—74 కాలంలోబొగ్గురవాణాకు ఉద్దేశించిన పదిపెద్ద వాణిజ్య నౌకలను భారత్‌కు విక్రయించడానికి రుమేనియా సూత్రప్రాయంగా అంగీకరించింది.

విశాఖపట్నంలోని హిందుస్థాన్ నౌకా నిర్మాణ సంస్థ రూపొందించిన నమూనాను అనుసరించి ఆరు వాణిజ్య నౌకలు భారత్ కోసం నిర్మించాలన్న ఉద్దేశానికి కూడా రుమేనియా సుముఖత వ్యక్తం చేసింది.

కేంద్ర నౌకవాణిజ్య శాఖ మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు ఇటీవల రుమేనియాలో జరిపినపర్యటన ఫలితంగా ఇది సాధించబడింది.

డాక్టర్ రావు నెల సాయంత్రం ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ భారత్ పత్రికా రుమేనియా నౌకలకి రుమేనియా అంగీకరించి నట్లుగా సంబంధించిన సందేశం రుమేనియా ప్రభుత్వంలో సన్నిహితులు తెలియజేశారని తెలిపారు.

ఈ నౌకల కొనుగోలుకు భారత విదేశీ నౌకాశ్రయాలు కర్చు పెట్టవలసిన అవసరం వుందని ఆయన అన్నారు.

—:o:—

న్యూఢిల్లీ, అక్టోబర్ 24: ఎర్రకాంగ్రెస్ సమావేశాలు ఈనెల మొదటివారంలో [illegible] జరిగినట్టు.

ఎక్సైజు ఆదాయం 4 కోట్లు పెరుగుదల

రాష్ట్రంలో రెండు సంవత్సరాల పరిస్థితిని వివరిస్తూ మంత్రి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 24:

రెండు సంవత్సరాలలో ఎక్సైజు ఆదాయం నాలుగు కోట్ల రూపాయలు పెరిగిందని ఎక్సైజు శాఖామంత్రి శ్రీ వెంగళ్ళ సత్యనారాయణరావు పత్రికా విలేఖరులకు చెప్పారు.

శ్రీరావు యిలా చెప్పారు: "ఎక్సైజు పన్నువల్ల దాదాపు 16 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి వస్తుంది. క్రింద టేడు 90 లక్షల రూపాయలు, యీ ఏడు 2 కోట్ల రూపాయలు అధికంగా వచ్చింది. టీపీకట్లు వల్ల మామూలుగా వచ్చే సొలిగా ఆదాయం కోటిన్నర కాక యీ ఏడు 20 లక్షల అధికంగా వచ్చింది. హైదరాబాద్‌లో 23 సికింద్రాబాద్‌లో 17 విదేశీ సారా అమ్మే దుకాణాలు ఉన్నాయి. నూరు దుకాణాలు కొత్తగా నెలకొన్నాయి. జిల్లాలో బోరు లైసెన్సుల సంఖ్య కూడా పెరిగింది. సుమారు 25 లక్షల రూపాయలు వస్తున్న నారాయణగూడ, కామారెడ్డి సారా ఉత్పత్తి దుకాణాలను బోధన్ చక్కెర కర్మాగారం వారి భూమిమీద నిర్మించేందుకు ప్రభుత్వం కొలుకు యివ్వాలనుకుంది".

మధ్యప్రదేశ్ సంక్షోభం

పరిష్కార సాధనకై న్యూఢిల్లీలో చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 24 మధ్యప్రదేశ్‌లో పరిపాలన చేస్తున్న సంయుక్త విధాయక్‌దళ్ నుంచి తాము వైదొలగుతామని ఇటీవల బెదిరింపు కారణంగా ఆ రాష్ట్రంలో భర్తీకాని మంత్రివర్గ సంక్షోభ పరిష్కారానికై నేడిక్కడ చర్చలు ప్రారంభమైనవి

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా, జనసంఘ్ నాయకుడు శ్రీ అటల్‌బిహారీ వాజపాయితో 30 నిముషాలకు పైగా చర్చలు జరిపారు

ఆ తర్వాత శ్రీ సింగ్ శ్రీ బిజిలాల్‌వర్మ, శ్రీ ఎస్. పి. చంపియాంతో కలసి ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎస్ ఎం జోషిని కలుసుకున్నారు.

శ్రీ సింగ్ శ్రీ వాజపాయితో జరిపిన చర్చల సందర్భంలో రాష్ట్రంలో అవిశ్వాస తీర్మానానికు తాను యిటీవల తీసుకున్న చర్యను గురించి వివరించి నట్లు తెలుస్తున్నది.

అయితే యీ చర్యలవల్ల తమ పార్టీ సంతృప్తి చెందలేదని శ్రీ వాజపాయ్ శ్రీ సింగ్‌కు చెప్పారు మిశ్రమ ప్రభుత్వ ప్రతిష్ఠ పునరుద్ధరణకు సరికొన్ని చర్యలు తీసుకోవాలని, లేనిచో తమ పార్టీ శ్రీ సింగ్‌కు సుదృఢత కొనసాగించటం కష్టమని శ్రీ వాజపాయ్ అన్నట్లు తెలుస్తున్నది అన్ని స్థాయిలలో అవినీతిపై పోరాడే అభీష్టం సంయుక్త విధాయక్‌దళ్‌కు వుండడం ప్రధానమని కూడా శ్రీ వాజపాయ్ అన్నట్లు తెలుస్తున్నది. ముఖ్యమంత్రి ఏమి చర్యలు తీసుకోవాలని తమ పార్టీ అనుకొంటున్నదో వాటిని గురించి శ్రీ వాజపాయి స్పష్టంగా తెలియ జేశారు.

శ్రీ సింగ్, శ్రీ వాజపాయి శ్రీ ఎస్. ఎం. జోషి, గ్వాలియర్ రాజమాత నేటి సాయంత్రం ఇక్కడ సమావేశ మవుతున్నారు ఈ సంఘం కేంద్ర పార్లమెంటరీ బోర్డు కూడా నేటి రాత్రి సమావేశం అవుతున్నది

నేడే చూడండి!
అత్యద్భుత సాహసోపేతమై హాస్యరసప్రధానమై అడుగడుగునా ఆశ్చర్య పరచే క్రొంగ్రొత్త జానపద చిత్రం
పద్మశ్రీ పిక్చర్స్
బాగ్దాద్ గజదొంగ
దర్శకత్వం—యోగానంద
KE

పత్రికలు.. ప్రజలు ప్రశంసిస్తున్న చిత్రం!
నేను చిన్న నిజం దాచేను! అది వెయ్యి అనర్థాలకు దారి తీసింది!
చూడండి!
అత్యంతప్రతిభాశాలి రావు సమర్పించు సూర్యాచిత్ర వారి
పెళ్లిరోజు
నిర్మాతలు M. S. శ్రీరామ్, సనకేశ్వరరావు • శ్రీనటరాజ్ • అమృత
విజయవాడ శ్రీ నటరాజ్ లో 28-10-68 నుండి ప్రతిరోజు [illegible] ఆటలు
సా. 2, సా. 6, [illegible] గంటలకు

నేడే ప్రారంభం!
అమృత .... రాజమండ్రి
వెంకటేశ్వర .... విజయవాడ

ట్రాన్స్ఫర్

వెలకు 10/- ఎంతగా నాలు దాంధ్రతిని ఎపిస్ మోడల్ ఆల్ వరల్ 3 బ్యాండ్ ఇంటర్ పొందండి రి రు. 265/- Capital Traders (APM) P.B 1477 Delhi-6

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు

మెకానికల్ వర్కుల్

టెండరు నోటీసు నెం. TP/42/68 కు గడువు పొడిగింపు నోటీసు

"శ్రీశైలం ఆనకట్టకు గేటుల్ చేసి స్లుయి యెరెక్షన్ మరియు కమిషనింగ్" నకి తెలుపబడిన టెండర్లు అందుకొన ఆఖర తేదీ మరల తేదీ 31—1—1969 సా 3 గంటలవరకు పొడిగింపబడినది. టెండర్లు అదేదినము సా. 4 గంటలకు తెరువబడును.

ఎస్. జి. మాధవన్,

సూపరింటెండింగ్ ఇంజనీరు,

పిడబ్ల్యుడి, మెకానికల్ సర్కిల్,

శ్రీశైలం ప్రాజెక్టు కాంప్లెక్స్.

అమ్మలమడుగు పంచాయతి సమితి

నూటిక: F/3973/67

వేలం నోటీసు

ఇందు మూలముగ యావన్మందికి తెలియ జేయడమేమనగ, జమ్మలమడుగు గ్రామంలో యుండు చెక్కపని కేంద్రములో నిల్వయున్న తోళ్ల వరికరములు, మరియు చర్మముతో తయారుచేసిన వస్తువులు, చర్మము కుట్టు మిషనులు, మొదలగునవి జమ్మలమడుగు గ్రామంలోయున్న చెక్కపని కేంద్రమువద్ద బ్యాంకు డెవలప్‌మెంటు ఆఫీసరు జమ్మలమడుగు వారిచే 1-11-68 తేది పురదుం 10—30 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. వేలము పాడువారు వేలము వేయు వస్తువుల జాబితాను జమ్మలమడుగు పంచాయతి సమితి కార్యాలయములో పనివేళలలో చెక్కపని కేంద్రములో చూచు నవచ్చును వేలం పాటపాడువారు రు. 100/— లు ధరావత్తు కట్టవలయును. పట్టి రే వేలంలో పాల్గొనుటకు అర్హులగా వుండరు. పాడు వేలం పాడినవారు సొమ్మును నిర్ణీత కాలపు లోపల చెల్లించవలయును. అందుకు తప్పిన వారు మన్నవులను వేలంపాడి రాగల నష్టమును అతనినుండి భర్తీ చేయుటకు చర్య కైకొనబడును. సరియైన ధర వీ వస్తువులకైన లభించనియెడల అట్టి వేలము పాటను రద్దు చేయుటకు బి. డి. ఒ. గారు సర్వ హక్కులు కలిగియున్నారు.

(సం) కె. ఇన్నారెడ్డి,

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు, జమ్మలమడుగు.

హోమియోపతి

ఇంగ్లీషులోనుతెలుగులోను హోమియోపతి వైద్యంపై పోస్టల్ కోర్సు ఇవ్వగలము. వైద్యంచేయుటకును, ప్రభుత్వముచే 'B' రిజిస్ట్రేషను సంపాదించ సంసిద్ధులగుటకును ఇదిమిక్కిలి ఉపయోగమైనది. వివరములకొరకు తెలుగు ప్రాస్పెక్టస్ కొరకు ఈ దిగువ యడ్రసుకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపత్స్

6, స్ట్రింగర్సువీధి, మద్రాసు—1.

వేలము ప్రకటన

విజయవాడ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్, పి. బి. 368, విజయవాడ—2.

ఈ బ్యాంకు తాలూకు విల్లీస్ జీపువారు తే 1—11—68 ది ఉదయము 9—0 గంటలకు బ్యాంకు భవనమువద్ద బహిరంగముగా వేలముద్వారా అమ్మబడును. వేలం షరతులు బ్యాంకులో తెలుసుకొనవచ్చును. కావలసిన వారు వేలములో కొనుక్కొనవచ్చును. వేలమునకు ముందుగా కొనదలచినవారు జండిని చూచుకొనవచ్చును.

(సం.) ఇ. బి. ని. రాఘవయ్య, ప్రెసిడెంటు.

తరచు మూత్రం విసర్జిస్తున్నారా

తరుచుగా మూత్ర విసర్జన ఒక ప్రమాదకరమైన వ్యాధి. ఇది రోజురోజుకు వ్యాధిగ్రస్తునిపై తన ప్రభావం చూపి మృత్యుముఖానికి దారితీస్తుంది.

ఈ వ్యాధిచే బాధపడువారు అధికదాహము, అకలి, శరీరమంతా నొప్పులు, శారీరక మానసిక కార్యములందు అశ్రద్ధ, దినదినమునకు బలహీనులగుట, మరదలు చర్మ వ్యాధులు, కాలేయ మాంద్యము, బలహీనమైన మూత్రపిండములు, పరిగి లేని మూత్రకోశము కలిగి వుందురు. ఈ వ్యాధిని అశ్రద్ధ చేసినయెడల కీళ్ళవాతము, చూపుమాంద్యము, నిద్రలేకుండుట, అతిసారము రాచకురుపులు, శారీరక మానసిక బలహీనత అలసట నిస్తాణ వరమల బలహీనత సంభవించును.

ఈ వ్యాధితో బాధపడువారు మాకు వ్రాయగోరడమైనది. మేము "ఉచిత వైద్య సలహా యిచ్చి, ఈ ప్రమాదకరమైన వ్యాధినుండి ఇన్‌జక్షనులు,ఉపవాసములు లేక కటిన ఆహార నియమములు లేకుండా విముక్తి పొందుటకు సహాయపడెదము

BARRYS REMEDIES LABORATORIES (P.A)

10 Wellesley Square

Calcutta—16

కేరళమంత్రి మృతి

తిరువాంద్రం, అక్టోబరు 24: కేరళ పంచాయితీ శాఖ మంత్రి శ్రీ ఎం. సి. జాబుముద్ కుంక్కాతపంపేరోని నివాసభవనంలో నేటి సాయంత్రం 2—55 గంటలకు మృతి చెందారు.

మొరార్జీ సూచన

(1 వ పేజీ తరువాయి)

అన్నారు.

ఐక్యరాజ్యసమితి, దాని అనుబంధ సంస్థల కార్యకలాపాల విషయంపై ప్రజలలో జాగృతి కలిగించేందుకు, అధ్యయన కార్యక్రమం పరంపరను ప్రారంభించడంలో చొరవ గైకొన్నందుకు ఆయన భారతరాని సమితి సంఘాల సమాధానను లభించిందన్నారు.

కాని, సామాన్య ప్రజలకన్నా, శాంతి సాధన బాధ్యతగల శక్తి వంతమైన వేశాంకే ఈ బోధన అవసరమని ఆయన చెప్పారు.

యుద్ధాలు చేసేది ప్రభుత్వాలేగాని, ప్రజలుకాదని ఆయన అన్నారు. యుద్ధం ప్రకటించినప్పుడు ప్రజలను సంప్రదించడం జరగదని, ప్రభుత్వ చర్యను ప్రజలు అంగీకరించవలసి వస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ప్రజలను యుద్ధ మనస్కులుగా చేసేది కూడా ప్రభుత్వాలేనన్నారు.

ప్రభుత్వాలుకూడా పరిమితులలోఉంచటం అవసరమని, ప్రజలు తమ అభీష్టాలను గట్టిగా చెప్పగల శక్తిని సంపాదించుకుంటేనే ఇది సాధ్యమని ఆయన వివరించారు. అయితే ఇది కేవలం ఒక్క దేశంలో సాధించడం సాధ్యంకాదని ఆయన చెప్పారు.

ప్రపంచంలో పూర్తిగా నిరాయుధీకరణ సాధించడానికి భారత్ కృషిని గురించి ప్రస్తావిస్తూ, అన్ని దేశాలు తమ ఆయుధాలను సమితికి అప్పగిస్తే ఈ సమస్య పరిష్కృతమవుతుందని, అయితే ఇది సాధ్యమవునో కాదో తాము చెప్పజాలమని ఆయన అన్నారు.

ప్రజలు శాంతిని గురించి మాట్లాడినంత కాలం, యుద్ధం నానాటికీ అంపశయ్యపుతుందని ఉప ప్రధాని చెప్పారు. కాని యుద్ధం చేయడం చెరితనమని, శాంతియుత పరిష్కారం అందరికీ ప్రయోజనకరమని ప్రజలను విశ్వసింపజేసే దాకా శాంతిని గురించిన ప్రసంగం కొనసాగాలని ఆయన అన్నారు.

ప్రతి దేశంలోను సాంఘికమైన లావాదేవీలలో పనులు శాంతియుతంగా జరిగిపోతాయని, ఈర్ష్య, ద్వేషాల దోరణులు అణచివేయబడతాయన్న విషయాన్ని సమాజం గ్రహించేలా చేయాలని ఆయన సూచించారు.

గాంధీజీ తన దేశస్థులకు శాంతి, అహింస అను బోధించారని, అందువల్లనే భారత్‌కు ఐక్యరాజ్యసమితిలో విశ్వాసం వున్నదని ఆయన చెప్పారు. కాని ఆయన బోధలు కొన్ని సందర్భాలలో అమలు కాకపోవడం వల్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఆ గాంధీజీ బోధనలు సమితి మరింత శక్తివంతంగా, సమర్థంగా రూపొందడానికి తోడ్పడగలవన్నారు.

ఐక్యరాజ్యసమితి పట్ల మనకు ఇతోధిక విశ్వాసం ఉండాలని, ఆ విశ్వాసం మన చర్యలలో ప్రతిబింబించాలని ఆయన ఉద్బోధించారు.



ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ నెల 21 న సీతానగరంలో పుష్కరం ఏర్పాట్లు, ఎత్తిపోతలకు పచ్చజెండా ఊపిన ఈ ఫోటోలో వున్నవారు సరసగా శ్రీయులు ఎం. వెంకటరత్నం (గుంటూరుజిల్లా కలెక్టరు) జి. ఎస్. రాజు (విజయవాడ) పానుగంటి రామయ్య (ఎస్. పి.) తులాబండి నాగేశ్వరరావు (ఎం.ఎల్. ఎ.) కె. కనకయ్య (తాడేపల్లి సర్పంచ్) ప్రభృతులు వున్నారు.

తూర్పు యూరప్ వాణిజ్య వర్గాల వింత పైఖరి

ప్రభుత్వ వాణిజ్య సంస్థ ఆందోళన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) న్యూఢిల్లీ, అక్టోబరు 24:

భారత దేశంలోని తూర్పు యూరప్ దేశాల వాణిజ్య సంస్థల వర్గాల వైఖరి ప్రభుత్వ వాణిజ్య సంస్థకు చికాకు కలిగిస్తున్నట్లు అధికారయితంగా తెలుస్తున్నది.

ప్రభుత్వ రంగానికి ప్రాధాన్యత యిచ్చే సోషలిస్టు దేశాల ప్రతినిధులమని చెప్పుకొంటున్న ఈ ప్రతినిధి వర్గాలు ఇప్పుడు ప్రయివేటు రంగంలోని సంస్థలతో సరాసరి సంబంధాలు పెట్టుకొంటున్నాయి. దీనివలన భారత ప్రభుత్వ వాణిజ్య సంస్థకు చెల్లించవలసిన కమిషన్‌ను ఆదా చేయవచ్చునని వారి భావం. ప్రభుత్వ వాణిజ్య సంస్థ స్వతహాగా ఉత్పత్తి సంస్థకాదు. ప్రయివేటు రంగంలో తమకు లభించే సౌకర్యాలు ప్రభుత్వ వాణిజ్య సంస్థ ద్వారా లభించనని తూర్పు యూరోపియన్ వాణిజ్య ప్రతినిధి వర్గాలు భావిస్తున్నాయని తెలుస్తున్నది.

ఇటీవల ప్రభుత్వ వాణిజ్య సంస్థ వ్యవహారాలపై సమీక్ష జరిపిన సంఘం ఈ అంశాలను పేర్కొన్నది.

భారత దేశంలోని ప్రభుత్వ ప్రయివేటు రంగాలతో పోటీలో తమకు లాభాలను చేకూర్చుకొనటానికి తూర్పు యూరప్ వాణిజ్య వర్గాలు ప్రయత్నం చేయటంలో తప్పు లేకపోయినప్పటికీ, ఆ దేశాలలో (తూర్పు యూరప్) భారత ప్రభుత్వ వాణిజ్య సంస్థ ఇదే విధమైన లాభాలకొరకు ప్రయత్నిస్తేవారు ఆ ప్రయత్నాలను కొనసాగనివ్వటం లేదని ప్రత్యేకంగా పేర్కొంటున్నారు.

తూర్పు యూరప్ దేశాలలోని ఆయా ప్రభుత్వ వాణిజ్య సంస్థలతోనే భారత సంస్థ వాణిజ్యం చేయాలని వారు ఆంక్షలు విధిస్తున్నారు. దీనిపై ఇక్కడ తగినంత ఆందోళన వ్యాపించివుంది. ఆయా దేశాల సంస్థలతో భారత వాణిజ్య సంస్థ ఒక ఒప్పందం కుదుర్చుకోవాలని గూడా సమీక్ష సంఘం ఒక సూచన చేసింది.

రక్షణ మంత్రి మాస్కో పయనం

న్యూఢిల్లీ, అక్టోబరు 24 : రక్షణ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేటి ఉదయం మాస్కోబయలుదేరి వెళ్ళారు. ఆయన సోవియట్ యూనియన్‌లో ఏడు రోజులపాటు వుంటారు. ఆయన వెంటలెఫ్టినెంట్ జనరల్ జి.జి.బెహూర్, ఎయిర్‌మార్షల్ రాజారామ్, రక్షణశాఖఅదనపు కార్యదర్శి శ్రీ డి. ఆర్. కోహ్లీ, సంయుక్త కార్యదర్శి శ్రీ కక్కర్ కూడా వున్నారు. రియర్‌అడ్మిరల్ ఎస్. కృష్ణన్ మాస్కోలో ఈ బృందాన్ని కలుసుకుంటారు. ఆయన ప్రస్తుతం ఫ్రాన్స్‌లో వున్నారు.

సైనిక సిబ్బంది ప్రధానాధికారి జనరల్ కుమారమంగళం, ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జున సింగ్, సోవియట్ రాయబార కార్యాలయం సీనియర్ అధికారులు వారికి వీడ్కోలు యిచ్చారు.

సోవియట్‌యూనియన్‌లో వుండే వారం రోజులలోను రక్షణ మంత్రి, ఆయన బృందం అక్కడి రక్షణ సంస్థలను సందర్శించి భారత్ రక్షణ అవసరాలను గురించి చర్చలు జరుపవచ్చు.

రక్షణ మంత్రి సోవియట్ ప్రధాని శ్రీ కొసిగిన్‌ను కలుసుకొనవచ్చు. సోవియట్ ప్రభుత్వం ఈ ఏడాది ఆరంభంలో రక్షణమంత్రిని తమ దేశానికి ఆహ్వానించింది. (యు.ఎన్. ఐ).

"పూర్తి ఆహారం తినలేకపోతున్నా"

రాజాజీకి అన్నాదురై లేఖ

మద్రాసు, అక్టోబరు 24— తాముయింకా సంపూర్ణ ఆహారం తీసుకొనే స్థితిలో లేమని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారికి వ్రాసిన లేఖలో తెలియ జేశారు.

కొత్తగా వైద్యులు నిర్ణయించిన ఆహారానికి ఎలా అలవాటు పడటమనేదే తాము యిప్పుడు ఎదుర్కొంటున్న సమస్య అని కూడ అక్టోబరు 11న వ్రాసిన లేఖలో శ్రీ అన్నాదురై పేర్కొన్నారు.

ముల్కీ నిబంధనలు

(1 వ పేజీ తరువాయి)

ఎ. శ్రీరాములు ప్రకటించి వున్నారు. ప్రభుత్వం నిర్ణయం చేసిన ఈ నిర్ణయానికి ఆంధ్ర ఉద్యోగులుకు విచారాన్ని,ఆశ్చర్యాన్ని,నిస్పృహను ప్రకటించారు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు కలసిపోయినందువల్ల ఉభయ ప్రాంతాలలో ఉద్యోగులు కొందరు తమకు అన్యాయం జరిగిందని అంటూవున్నారు, ఇల్లాచేసేవాళ్ళు ఎప్పుడూవుండే వుంటారు. కాకపోతే తీవ్ర అన్యాయం జరిగినట్లు అది ఏ ప్రాంతానికి చెందిన ఉద్యోగి విషయంలో కాని సర్దుబాట్లు ఏమీ లభ్యంకాలేదు. తెలంగాణాలో పని చేస్తున్న లకా 20 మంది ఎస్. జి. ఒ.లలో నాలుగుమంది మాత్రమే ముల్కీలులేని వారు అని ప్రభుత్వం పేర్కొనింది లెక్కల ప్రకారమే తేలినదంటే ఈ ఆందోళనలోని అర్థం దానికదే లేటు చెల్లనట్లగలదు. ఈ 4 మంది లోనే 1500 మంది ఉపాధ్యాయులు. ఈ ఉపాధ్యాయులను తెలంగాణాలో కొఉద్యోగాలు భర్తీచేసే నాటికి అర్హులైన తెలంగాణావారు లేనందువల్లే ఆంధ్ర ప్రాంతీయులను వేయడం జరిగింది. అప్పుడు వారిని వెంటనే పంపివేస్తే విద్యారంగం దెబ్బతినుచున్నదని, వారు వుండాలని తెలంగాణా నాయకులు, ఉద్యోగులు కోరుతున్నారు. అయితే అర్హులు, యోగ్యులు వున్న ఉద్యోగులు వచ్చినప్పుడు వారిని పంపించి వేయగలరు.

వాళ్ళు 4, 5 ఏళ్ళు ఉద్యోగాలు చేశాక వారిని వేరేచోటకు పంపడం సబబు కాదనీ, పంపించేట్లయితే వేరే చోట వారిని వెంటనే వేసేట్లు ఏర్పాట్లు చేసుకోవలసి వుంటుందని అభిప్రాయం వెల్లడించబడింది. రేపు ఎప్పుడో తెలంగాణా వేరేగా వుండాలని ఎవరో ఆందోళన చేయబోతారు అని బాధ్యత గల మంత్రులే కొందరు యీ ముల్కీ నిబంధనలు మరో 5 ఏళ్ళపాటు వుండాలని జరిగిన ఆందోళన వెనుక వున్నారని ఒక అభిప్రాయం లేక పోలేదు. ప్రాంతీయ సంఘ ఆధ్యక్షులే కొన్ని చోట్ల జరిగిన అల్లర్లకు ప్రేరకులు అని ప్రభుత్వానికి వచ్చిన గూఢచారి వర్తమానములవల్ల తెలుస్తోంది. కొందరు దొంగ సర్టిఫికేట్లు సంపాదించి ఇతర ప్రాంతం వారు ఉద్యోగాలు సంపాదించారని రకరకాలు ఉన్నప్పుడే ఇలా జరిగితే లేనప్పుడు ఇంకా ఎటువంటి అకార్యాలు జరుగుతాయో చూడాలనీ తెలంగాణా నాయకులు కొందరు అన్నారు. దాని ప్రభుత్వం దగ్గర వున్న లెక్కలు చూస్తే ఇట్టి వారి సంఖ్య అంత చెప్పదగినది కాదని తెలుస్తోంది. అయితే యీ లెక్కలను ప్రశ్నించే వారు కూడా వున్నారు.

ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రులలో అవుట్ పేషెంటు వార్డులు

సాయంత్రం 4 నుండి 6 వరకు నడపాలని నిర్ణయం: వైద్య డైరెక్టర్ ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 24 : వైద్య విద్య బోధించే ఆస్పత్రులలోనూ, ప్రధాన వైద్యాలయాలలోనూ సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటలవరకు అవుట్ పేషెంట్ వార్డులు వెంటనే నెలకొల్పబడుతాయని వైద్య శాఖ డైరెక్టరు డా. వి. భూషణరావు నేడు విలేకరులతోచెప్పారు. ప్రయివేట్ ప్రాక్టీసుపై నిషేధం విధించటంవలన ప్రభుత్వ వైద్యులకు ఇప్పుడు మరింత హెచ్చుకాలం విని యోగించగలరన్న దృష్ట్యా ఈ నిర్ణయం గైకొన్నట్లు ఆయన చెప్పారు.

ప్రభుత్వపు అనుమతి లేకుండానే తమ దగ్గర బంధువులకు ప్రభుత్వ వైద్యులు వైద్యం చేయటానికి వీలుగాబంధువుల జాబితాలు పంపవలసిందిగా వారిని కోరినట్లుగా గూడా 'డాక్టర్ భూషణరావు తెలిపారు.

అతి ముఖ్య వ్యక్తులుగా పేర్కొనబడిన మంత్రులకు, హైకోర్టు న్యాయమూర్తులకు, పార్లమెంటు, శాసనసభ్యులకు కూడా ప్రభుత్వ వైద్యులు వైద్యం చేయవచ్చునని ఆయన అన్నారు.

పేక్లినిక్‌లవలన కోటిన్నర ఆదాయం

నవంబరు ఒకటినుండి ప్రారంభం కానున్న పేక్లినిక్‌ల వలన సంవత్సరానికి 1 కోటి 60 లక్షల రూపాయల ఆదాయం రాగలదని అధికారయితంగా అంచనా వేశారు. రాగా ప్రయివేటు ప్రాక్టీసు నిషేధించినందుకు ప్రభుత్వ డాక్టర్లకు అదనంగా చెల్లించవలసిన భత్యంవలన సంవత్సరానికి సుమారు 64 లక్షలు ఖర్చు అవుతుంది.

నిర్ణీత కార్యక్రమం ప్రకారం క్లినిక్‌లను ప్రారంభించటానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ క్లినిక్‌లలో నిపుణులు రోజుకు ఎన్నికేసులు చేయట్లో గూడా ప్రభుత్వం నిర్ణయించింది. రోజుకు 10 కొత్త కేసులు, 14 పాత కేసులు కంటే హెచ్చు ఎక్కువ చూడడానికి వీలులేదు.

నిపుణులవద్దకు వైద్యానికి వచ్చినవారు 15 రూపాయలు, మామూలు వైద్యులకైతే 10 రూపాయలు చెల్లించాల్సి వుంటుంది. ఆ తర్వాత ప్రతిసారి 5 రూపాయలు చెల్లించవలసి వుంది. రోగుంవద్దకు నిపుణులైన డాక్టర్లు వెడితే ఒక్కొక్క తడవకు 30 రూపాయలు, వైద్యాధికారికి 20 రూపాయలు ఇవ్వవలసి వుంటుంది. ఈ ఫీజులో 25 శాతం వైద్యులకు వెడుతుంది.

ప్రయివేటు ప్రాక్టీసులపై నిషేధానికి నిరసనగా రాజీనామా చేయగలమని కొందరు వైద్యులు బెదిరించినప్పటికీ ఇంతవరకు డైరెక్టర్ కార్యాలయానికి ఎవరి రాజీనామాలు అందలేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు సుమారు 3000 మంది సివిల్ సర్జన్‌లు వున్నారు.

పే క్లినిక్‌ల వలెనే సండ్ల క్లినిక్‌లు గూడా నడుపబడుతాయని వైద్యశాఖ డైరెక్టర్ డాక్టర్ భూషణరావు తెలిపారు. జంటనగరాలలో సహా జిల్లాలు, తాలూకా కేంద్రాల ఆస్పత్రులలో కేంద్ర ప్రభుత్వోద్యోగుల సౌకర్యార్థం ప్రత్యేక క్లినిక్‌లు ఏర్పాటు చేస్తారు.

క్లినిక్‌లు ఎలా పని చేస్తాయో ఆయన వివరిస్తూ ఏ పని రోజునైనా వైద్యసహాయం కావలసినవారు రిసిడెంషియల్ మెడికల్ ఆఫీసరుకు పోయిచేరి తాము ఎవరి దగ్గర చికిత్స పొందదలచారో చెపితే ఆ వైద్యుడు పరీక్షచేసి ఏర్పాట్లు జరుగుతాయి అని చెప్పారు. ఫలాన వైద్యుడి చేతనే పరీక్ష చేయించుకొనాలని చెప్పకపోతే అర్.ఎం.ఒ.లే నిర్ణయిస్తారు.

—:o:—

కెనడా సెనేట్‌లో సంజీవరెడ్డి

ఒట్టావా, అక్టోబరు 24 : లోక్‌సభ సభాపతి డా: సంజీవరెడ్డి విన్ని కెనడా సెనేట్ సభ కార్యక్రమాలను తిలకించారు.

శ్రీ రెడ్డి సభరాకి ప్రవేశించగానే ఆయనను సభ్యులు పెద్దపెట్టున హర్షధ్వానాలతో స్వాగతం యిచ్చారు.

సభాపతి పెంటు కెనడాలో భారత రాయబారి జనరల్ బాధురీ కూడా వున్నారు.

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు - కుడికాలువ

చేరుభొట్లపాలెం డిస్ట్రిబ్యూటరీ టెండరు వాయిదా

టెండరు నోటీసు 2/67—68 విజయపురి సౌత్ (ప్రస్తుతం కాకెంపూడి) సర్కిల్ ద్వారా దిగువ పనుల నిమిత్తం కోరబడిన టెండర్ల స్వీకరణ గడువు అలాగే మరికొద్దిరోజులు పొడిగించిన నేపథ్యంలో సాయంత్రం 4 గంటలవరకు వాయిదా వేయబడినది. అదే రోజున సాయంత్రం 4 గంటల 30 నిమిషములకు టెండర్లు తెరువబడును.

పనుల నెం.	పని పేరు	యార్నెస్టుమనీ డిపాజిట్	టెండరు షెడ్యూల్సు పరిశీలనచేయబడు తేదీ	టెండర్ల స్వీకరణ గడువు
1	2	3	4	5
1)	నాగార్జునసాగరు కుడి కాలువ మైనర్ 121.6.613 నుండి మైనర్ 122.1.613 వరకు త్రవ్వుట.	25,500	18—11—68	27—11—68
2)	నాగార్జునసాగరు కుడి కాలువ మైనర్. 122.1.613 నుండి మైనర్. 122.5.283 వరకు త్రవ్వుట.	1,12,500	18—11—68	27—11—68
3)	నాగార్జునసాగరు కుడి కాలువ మైనర్. 122.5.283 నుండి మైనర్. 123.3.283 వరకు త్రవ్వుట.	86,000	18—11—68	27—11—68
4)	నాగార్జునసాగరు కుడి కాలువ మైనర్. 123.3.283 నుండి మైనర్. 123.7.273 వరకు త్రవ్వుట.	21,700	18—11—68	27—11—68

టెండరు షెడ్యూల్సు కొరకు దరఖాస్తులను 16—11—68 తేదీ లోపుగా పంపవలయును.

యార్నెస్టుమనీ డిపాజిట్‌కు 3 వ కాలములో సూచించిన విధముగా హామీపత్రము పరిశీలించబడినది.

టెండరు నోటీసు నెం 2/67—68 విజయపురి సౌత్ సర్కిల్ (ప్రస్తుతం కాకెంపూడి సర్కిల్) ద్వారా ప్రకటించబడిన ఇతర నిబంధనలు యందు మార్పులేదు.

నాగార్జునసాగరు కెనాల్సు సర్కిల్ కాకెంపూడి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. } సి. కె. లోగనాథన్, సూపరింటెండెంగ్ ఇంజనీరు,

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

ఈ క్రింద తెలిపిన సామగ్రి నిల్వయుంచేయుటకై సీల్డు టెండరు "టిప్లి కేటు"ల యీ క్రింది సంతకముదారునిచే 15-11-68 తేదీ సా. 4 గంటలకు ముందుగా అందుకొనబడి, 16-11-68 మ. 2 గంటలకు ఆమోదయినవి. హాజరైయున్న టెండరర్లు లేక వారి ఆధికారం పొందిన ప్రతినిధులయెదుట తెరువబడును. టెండర్ కవరుమీద '..... దినాదు దాలు కానట్టిన టెండరు స్పెసిఫికేషన్ నెం.....; ధరావత్తు క్రింద చెల్లించవలసిన రూపాయలకు డిమాండ్ డ్రాఫ్ట్ నెం. ..... జతపర చబడినది." అని వ్రాయవలెను.

వ.నెం.	టెండరు స్పెసిఫికేషన్	స్పెసిఫికేషన్
1.	SE/O/ATP/62/68 69	ఎం.ఎస్. ఫ్లాట్స్ 75 mm × 40 mm.
2.	SE/O/ATP/63/68-69	ఎం.ఎస్. ఫ్లాట్స్ 100 mm × 50 mm మరియు 125 mm × 60 mm
3	SE/O/ATP/64/68 69	స్టీల్ చైర్ 7/11 ఎస్ డబ్ల్యు జి.
4	SE/O/ATP/65/68 69	స్టీల్ చైర్ 7/14 ఎస్ డబ్ల్యు జి.
5.	SE/O/ATP/66/68 69	ఎం.ఎస్. బోల్టులు మరియు నట్లు 39 mm × 16 mm, 76 mm × 16 mm, 89 mm × 16 mm.
6	SE/O/ATP/67/68 69	ఎం.ఎస్. బోల్టులు మరియు నట్లు 65 mm × 16 mm, 115 mm × 16 mm, 178 mm × 16 mm మరియు 229 mm × 16 mm
7	SE/O/ATP/68/68 69	'బి' టైపు డిస్కి బ్యూషన్ పెట్టెలు.
8.	SE/O/ATP/69/68-69	20 mm జి.ఐ. పైపు.
9.	SE/O/ATP/70/68 69	25 mm జి.ఐ. పైపు.
10	SE/O/ATP/71/68 69	40 mm జి.ఐ. పైపు.
11.	SE/O/ATP/72/68 69	65 mm జి.ఐ. పైపు.
12.	SE/O/ATP/73/68-69	80 mm జి.ఐ. పైపు.
13.	SE/O/ATP/74/68-69	జి. ఐ. బెండ్సు 20 mm.
14.	SE/O/ATP/75/68-69	జి. ఐ. బెండ్సు 25 mm.
15.	SE/O/ATP/76/68-69	జి. ఐ. బెండ్సు 40 mm, 65 mm. మరియు 80 mm.
16	SE/O/ATP/77/68-69	ఎం.ఎస్. ప్లేట్ 6 mm.
17.	SE/O/ATP/ 8/68-69	ఎం.ఎస్. ప్లేట్స్.
18	SE/O/ATP/79/68-69	రెడ్ ఆక్సైడ్ & అల్యుమినియం పెయింట్స్
19	SE/O/ATP/80/68-69	రెడ్ లెడ్ & గ్రే పెయింట్.
20.	SE/O/ATP/81/68-69	ఎస్. సి. ల్యాంప్ హోల్డర్లు.
21.	SE/O/ATP/82/68-69	సూపర్ ఎనామల్డ్ కాపర్ వైర్లు.
22.	SE/O/ATP/83/68-69	మనీలా రోప్ 20 mm & 25 mm.
23.	SE/O/ATP/84/68-69	ఫ్యూజ్ యూనిట్లు 15 ఆంప్స్ & 30 ఆంప్స్.
24.	SE/O/ATP/85/68-69	వల్క ఇన్‌సులేషన్ టేపు.
25.	SE/O/ATP/86/68-69	ఎల్. టి. షీట్‌కు లోపలు భాగములు.
26	SE/O/ATP/87/68-69	వనిముట్లు మరియు యంత్రములు (డ్రిల్లింగ్ మెషిన్, టిర్‌పర్ బోయ్ స్టీల్ అల్యూమినియం రోలర్స్ వగైరా)
27.	SE/O/ATP/88/68 69	సి. ఐ. నాబ్లు.
28.	SE/O/ATP/89/68-69	ఫ్లడ్ లైట్ ఫిట్టింగులు.
29.	SE/O/ATP/90/68-69	ముళ్ళ తీగ.

టెండరు స్పెసిఫికేషనుల కాపీలు కావలసినవారు ఒక్కొక్క స్పెసిఫికేషన్ కరీదు క్రింద రు. 5-15 వంతున రొక్కముగా లేక డిమాండ్ డ్రాఫ్ట్ (క్రాసుపై అకౌంటు పేయీ ఎండార్సుమెంటు లేకుండా) లేక మనియార్డరగా చీఫ్ అకౌంటెంటు/ఎక్స్‌ఛేంజర్/ఎ. పి. స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు, అనంతపూరు వారికి చెల్లించబడినట్లు పంపి, టెండరు ఫారములను ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆపరేషన్, ఎ. పి. స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు అనంతపూరు వారినుండి ఆఫీసు పనిచేయు దినములలో తే॥ 11 నుండి సా॥ 4 గంటల వరకు పొందవచ్చును. చెక్కులు, పోస్టల్ ఆర్డర్లు అంగీకరించబడవు. టెండరు స్పెసిఫికేషనుకై చేసిన చెల్లింపులు యే స్థితిలో కూడా తిరుగు జమ యివ్వబడదు.

(సం) జె. కృష్ణాచార్,

సూపరింటెండింగ్ యింజనీరు : ఆపరేషన్, ఎ. పి. స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు, అనంతపూరు.

తంతి : 'RAVALENGER' ఫోన్ : 19

వచ్చే సంవత్సరంనుంచి రాష్ట్రంలో పూర్తిమద్యనిషేధం

గాంధీ శత జయంత్యుత్సవ సదస్సు సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 24: రాష్ట్రం అంతటా వచ్చే ఎక్సైజు సంవత్సరం నుంచీ పూర్తిగా మద్యనిషేధం ప్రవేశ పెట్టాలని గాంధి శతజయంత్యుత్సవాలు పురస్కరించుకొని ఏర్పాటు చేయబడిన గోష్ఠంలోని హరిజన సమైక్యం నిషేధ యోనిటీ సంబంధించిన బృందం సూచించింది.

సంఘంలోని దళిత జాతులలో అత్యధికముగా హరిజనులే వున్నారనీ యీ మద్యపానం హరిజనులను బాగా పాడు కల్గిస్తున్నదని మద్య నిషేధం వలన హరిజనుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడగలవనటం భాయమనీ యీ బృందం పేర్కొన్నది. అందుకే ప్రజాభిప్రాయం ఇందుకు అనుకూలంగా సమీకరించి నిషేధం వున్న ప్రాంతాల్లోబాగా మద్యనిషేధం అమలు జరిగేట్టు చూడటానికి స్థానిక సంఘాలను ఏర్పాటు చేయాలనీ నిషేధాన్ని వచ్చేఎక్సైజు సంవత్సరంనుంచీ, ప్రస్తుతం నిషేధం లేని ప్రాంతాలకు విస్తరించేటప్పుడు లక్ష్యంతో పూర్తిగా మద్యనిషేధం అమలుచేయాలని సూచించారు. జాతీయ దృక్పథం అనేకటుం పరిశీలించిన మరొక బృందం తన సూచనలో కాంగ్రెసు ప్రధాన్యాయంగా వ్యవహరించే పార్టీ దేశంలో లేకపోవటం శోచనీయమనీ కాంగ్రెసు ఏకైక అఖిలభారత పార్టీగా వుంటున్నదనీ, దేశంలో ప్రజాస్వామ్యం నేడు పూని నిలబడాలంటే

ఫ్లూ జలుబు

నూచనలు: తలనొప్పి * పొడిదగ్గు * ముక్కు దిబ్బడి * వెంటి నెప్పులు * రొమ్ము బరువు. జ్వరం తగ్గకుండా ఉంటే డాక్టరును సంప్రతించండి.

కాని!

వీపు వెంటనే ఉపశమనం కలిగించడానికి

అమృతాంజనము

అందుబాటులో వుండనే వుంది

శక్తివంతమైన పరి మందులు కలిగివున్న అమృతాంజనము ఫ్లూ-జలుబును రెండు విధాలుగా నిరోధించగలదని తెలిసిన విషయమే.. అమృతాంజనము ఆవిరి లోపలికిపోలు రొమ్ము బరువును నడలించగలదు. రొమ్మునైన, వీపునైన కొద్దిగా అమృతాంజనమును బాగా రుద్దితే వెంటనే ఉపశమనం కలుగుతుంది.

AMR-11 A. TEL

దళిత వర్గాలకు విస్తృతంగా విద్యావకాశాల కల్పన

స్వయంపోషకతానికి అవసరమని బౌద్ధ మహాసభలో శ్రీమతి గాంధి సూచన

బొంబాయి, అక్టోబర్ 24:

పేద, దళిత వర్గాల ప్రజలు స్వశక్తిపై ఆధారపడేటట్లు చేయడానికి సాధ్యమైంత విస్తృతంగా వారికి విద్యావకాశాలు కలిగించవలసి వున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

రెండు రోజులు జరిగే అఖిలభారత బౌద్ధ మహాసభకు శ్రీమతి గాంధి నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు.

ఈ మహాసభకు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆర్.డి. భండారే (కాంగ్రెసు) అధ్యక్షత వహించారు. 12 సంవత్సరాల క్రితం 2500వ బుద్ధజయంతి సందర్భంగా స్వర్గీయ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ నాయకత్వాన బౌద్ధ మతాన్ని స్వీకరించిన షెడ్యూల్డు తెగల ప్రతినిధులు అనేకమంది ఈ మహాసభకు హాజరైనారు.

శ్రీలంక, తాయ్‌లాండ్, దక్షిణవియత్నామ్ రాయబారులుకూడా వచ్చారు.

షెడ్యూల్డు కులాలు, తెగలవారికి ఇస్తున్న విద్యా సౌకర్యాలను, బౌద్ధమతం స్వీకరించినంత మాత్రాన విరాకరించరాదని ప్రధానమంత్రి పేర్కొన్నారు. (బౌద్ధంస్వీకరించిన షెడ్యూల్డు తెగలవారికి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక విద్యా సదుపాయాలు రద్దు చేశాయి)

ప్రజల పేదరికాన్ని నిర్మూలించడమే స్వతంత్రభారత్ మచ్చుకి లక్ష్యమని, ఈ విషయంలో మత, లేదా మరే వ్యత్యాసాలకు తావు లేదని, దళితవర్గాల ప్రజలను సమున్నతం చేయవలసి వున్నదని ఇందు నిమిత్తం విద్యావకాశాలను విస్తృతంగా కలిగించాలని శ్రీమతి గాంధి కొక్కి చెప్పారు.

స్వాతంత్ర్యానంతరం యువకులకు విద్యా సదుపాయాలు హెచ్చుగా కలిగించబడినవని, ఈ రంగంలో ఇంకాఎంతో కృషి చేయవలసి వున్నదని ప్రజలందరికీ విద్యా సౌకర్యాలు కలిగించనిదే మన స్వాతంత్ర్యం సంపూర్ణమైనదిగా చెప్పజాలమని ఆమె అన్నారు.

12 సంవత్సరాల క్రితం మన దేశంలో 2500వ బుద్ధ జయంతి జరిగిందని అప్పుడు ప్రపంచం నలుమూలలనుంచి ప్రముఖవ్యక్తులు వచ్చారని బుద్ధుని సందేశం బహుళవ్యాప్తంచేయబడిందని శ్రీమతిగాంధి పేర్కొన్నారు.

—:o:—

తెలంగాణా సర్వీసుల భద్రత సౌకర్యాలు

రాష్ట్ర ప్రభుత్వ చర్యకు ఎన్. జి. ఓ.ల సంఘం హర్షం

హైదరాబాద్, అక్టోబరు 24: తెలంగాణా ఉద్యోగుల సర్వీసుల భద్రత సౌకర్యాలను మరి అయిదేళ్ళపాటు పొడిగించినందుకు తెలంగాణా ఎన్. జి. ఓ.ల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. అమోస్ రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

సర్వీసుల విలీనానికి తమ సంఘం వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేస్తూ, వెనుకబడిన తెలంగాణా సర్వీసుల సమస్యలను పరిష్కరించడం జరిగితే 1956 లో జరిగే ఎలాంటి పరిణామానికైనా తాము సుముఖమేనని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆకాశవాణి

శనివారం: అక్టోబరు 26

హైదరాబాద్ - ఎ

405.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.00 శ్రీ వెంకటేశ్వర ప్రభాతి, గద్యం 7.30 అదువిన్యాసం 7.45 సంకీర్తనం 7.55 సూక్తిముక్తావళి 8.30 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతార్

మ. 12.00 ప్రాథమిక పాఠశాలంకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతార్ 1.40 చిత్రసీమ 2.00 చిత్రసీమ 2.30 బాలానందం

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.15 ఉర్దూలో కార్యక్రమము 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 వెలుగుబాట 7.30 చిత్రసీమ 7.45 కవివిప్పు 8.00 షేక్ హుస్సేన్: క్లారినెట్ 9.30 నైనాదేవి గాత్రం 11.10 జనగణమన.

హైదరాబాద్ - బి

కడప 333.3 మీ

విశాఖపట్నం 3 2.6 మీ

సా. 5.55 నుండి రా. 11.40 వరకు

283 మీ

మ. 2.00 చిత్రపట్‌సే 2.20 కన్నడ కార్యక్రమం 2.45 మరాటీ కార్యక్రమం

రా. 8.00 శాస్త్రీయ సంగీత్ 8.40 శాస్త్రీయసంగీత్ 8.50 నగరవాణి 9.00 చిత్రపట్‌సే 9.30 ఉర్దూలో కార్యక్రమం 10.30 జనగణమన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాలం పదులు 7.15 దేశభక్తి గీతం 7.30 సంకీర్తి

మ. 12.00 ప్రాథమిక పాఠశాలకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వాద్యబృందము

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.15 సంప్రదాయ కీర్తనలు 6.30 పంటిపై రవి శంకర్: సితార్ 7.15 పంటసీమలు 7.45 కవివిప్పు 8.00 కర్నాటక 8.40 ప్రాదేశిక సమగ్ర సంగీత్ 9.30 నైనాదేవి గాత్రం 11.05 జనగణమన.

మద్రాసు - ఎ

416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.30 గాత్రం 8.00 సిక్కిల్ కుంజమణి పంకజ్‌లాపద్ 9.00 పెళ్లిసై 9.15 గాత్రం 9.45 ప్రజల్లా సంతానం 10.15 వీణ 10.30 మధురగీతం

మ. 11.30 ప్రాథమిక పాఠశాలకు 11.55 ప్రాంతీయ శెయిదిగల్ 12.00 ప్రజల్లా సంతానం 12.30 వేణువు 1.00 గాత్రం 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం.

సా. 5.00 వేణువు 5.30 కార్మికుల కార్యక్రమం 6.45 చిత్రగానం 8.00 కర్నాటకం 9.30 నైనాదేవి గాత్రం 11.00 జనగణమన.

దక్షిణ విశాఖ గ్రామీణ ప్రాంతాలకు బియ్యం

సివిల్ సప్లయిశాఖ అనుమతి

("వ్యక్తిగత విలేఖరి")

విశాఖపట్నం, అక్టోబరు 24: జిల్లాలోని గ్రామప్రాంతాలలోగల 22 లక్షల మంది ప్రజానీకం అవసరాలకు బియ్యం సప్లయి చేయడానికి ప్రభుత్వ ఆహార ధాన్యాల వాణిజ్య సంస్థల వ్యవహరించవచ్చని విశాఖపట్నం కలెక్టరుకు లోగడ యిచ్చిన ఉత్తర్వులను సివిల్‌సప్లయి శాఖ మార్చుకుంది. పరిమితంగా సరుకు తీసుకోవచ్చారు. బియ్యం ప్రయివేటు కాలాపు సేకరించడానికి యత్నించమన్నారు కూడా.

క్లిష్టపరిస్థితిని సివిల్‌సప్లయిశాఖకు వివరించడానికి జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎల్. శివరామ్ జాయింటు కలెక్టరు శ్రీ బి. ఎస్ యుగంధర్‌ను హైదరాబాద్ పంపిస్తున్నారు. పరిస్థితి తాత్కాలికంగా గట్టెక్కినట్టే.

జాయింటు కలెక్టరు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు సందర్శించారు. ప్రయివేటు ఖాతాపై బియ్యం సేకరించే అంశం కలెక్టరుతో చర్చించారు. కొత్త ఏర్పాట్లు ఎంత వరకు సఫలమయేదీ చేసి చూడవలసి ఉంటుంది.

—:c:—

రాజధానిలో గజరాజు వాహ్యాళి

న్యూఢిల్లీ, అక్టోబరు 24: గత రెండు రోజులూ పండుగ ఉత్సాహంతో వెల్లివిరిసిన రాజధానిలో పోలీసులు, పలువురు జాదగాండ్రను, దొంగలను, జేబు దొంగలను పట్టుకొన్నారు. అన్నిటికీ విచిత్రమైన పట్టేవేత ఏమంటే పోలీసులు ఒక గజరాజును కూడా బంధించారు.

రాజధాని శివార్లలోని నారాయణగ్రామంలో కొందరు సాధువులు— ఆ ఏనుగు యజమానులు— ఒక స్తంభానికి గొలుసుంతో ఏనుగును కట్టివేయగా అది తెంచుకొని నిన్న ఉదయం ఏనుగు రాజధానిలో ప్రవేశించి చాణక్యపురికి దారితీసింది. తన రాక సర్వులకీ తెలిసే విధంగా దారిలోని చెట్లను కొన్నిటిని పడగేసింది. పోలీసులు, సాధువులు ఏనుగును పట్టుకొనటం కోసం వచ్చారు. కానీ శాంతి భద్రత పరిరక్షకులే చురుగ్గా వ్యవహరించారు. ఏనుగును (జంబో) పట్టుకొని పోలీసు స్టేషనుకు తీసుకొని వెళ్ళారు. సాధువులు తిరిగి తమ శిబిరం చేరుకొన్నారు. పోలీసులు ఏనుగును ఆ తర్వాత వదిలివేశారు.

కృష్ణా పుష్కరాలు సలక్షణంగా పూర్తి

విజయవాడ పరిసరాలలో 50 లక్షలమంది స్నానాలు: అధికారులకు వీడ్కోలు

విజయవాడ, అక్టోబరు 24: కృష్ణా పుష్కరం 12 రోజులలోను విజయవాడ పరిసరగ్రామాలలో సుమారు 50 లక్షల మంది స్నానాలు చేసినా ఒక్క రోడ్డు ప్రమాదం గాని, కలరాకేసుగాని లేకుండా ఏర్పాట్లు జరిగాయని, కాని ఒక్క పిల్లవాడు తప్పిపోయి యింత వరకు దొరకలేదని, అతని కోసరం తీవ్ర ప్రయత్నం జరుగుతోందని కృష్ణా పుష్కర కమిటీ కార్యదర్శి, మున్సిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎ. మాధవరావు నిన్న పుష్కర ముగింపు రోజున వివిధ జిల్లాల నుండి విచ్చేసిన అధికారులకు, సిబ్బందికి వీడ్కోలు యిస్తున్న సందర్భంలో ప్రకటించారు.

పురపాలక సంఘ కార్యాలయంలోని పుష్కర కంట్రోలు రూములో అల్పాహారం విందు అనంతరం జరిగిన సభకు జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎన్. శాస్త్రి అధ్యక్షత వహించారు. పుష్కర కమిటీ కార్యదర్శి శ్రీ మాధవరావు నివేదిక ప్రకటించారు. తూర్పు రేంజి పోలీసు డి.ఐ.జి. శ్రీ సలాంఖాన్, ఆరోగ్య శాఖ డిప్యూటీ డైరెక్టరు డా: వై. సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ పుష్కర ఏర్పాట్ల విషయంలో జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎన్. శాస్త్రి యిచ్చిన సహకారాన్ని ప్రశంసించారు.

డి. ఐ. జి. శ్రీ సలాంఖాన్ ప్రసంగిస్తూ, గోదావరి పుష్కరానికి 9 నెలల ముందుగా ఏర్పాట్లు చేయబడ్డాయని, యిక్కడ ఒక నెలరోజులలో చేసినా అక్కడ అంతటి పటిష్ఠంగా, సమర్థవంతంగా నిర్వహింపబడ్డాయన్నారు. గోదావరి పుష్కరానికి రాజమండ్రి వచ్చిన యాత్రికుల కన్నా, కృష్ణా పుష్కరానికి రోజూ యాత్రికుల సంఖ్య ఎంతో ఎక్కువగా వుందని, యింతటి రద్దీని తట్టుకోటానికి అధికారులకు నిత్యం ఒక సమస్యగా వుండేది అన్నారు. అన్ని శాఖల అధికారులు యీ కృషిలో సంపూర్ణంగా సహకరించటం, పౌరులు యీ ఏర్పాట్లలో తోడ్పడటంవల్ల, ఎంతో జయప్రదంగా నిర్వహింపబడ్డాయని పేర్కొన్నారు.

నాగ ప్రతినిధివర్గం నిజలింగప్పతో నేడే సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 24: భారతప్రభుత్వానికి, నాగజాతీయ మండలికి మధ్య సంప్రతింపులు జరిగేందుకు అవసరమైన సన్నాహాల నిమిత్తం ఏడుగురు సభ్యులుగల ప్రత్యేక నాగకమిటీ మొన్న ఇక్కడకు వచ్చింది.

రిజిస్ట్రేషన్

ట్రేడ్ మార్కులు— పేర్లు—పేటెంటు డిజైనులు— కథలు —పాటలు, టిటిలు కాపీరైట్‌వగైరా ఆల్ ఇండియా గవర్నమెంటు రిజిస్ట్రేషన్ పొందుటకు మాతో సంప్రదించండి. వివరములు ఉచితముగా తెలుపబడును.

Lt. R. SWAMI, Toynbee, Madras—18 తేదీ 440

బి-టెక్స్

తెలుపు ఆయింట్‌మెంట్

తామర, దురద, పలి వలన కలిగే పగుళ్ళు, చిడుము మరియు మెత్తిమలకు

బి టెక్స్ హౌస్, బొంబాయి—67

శంకర్ బ్రాండ్ సిమెంటు

ప్రతి ఒక్కరిచే ఎన్నుకొనబడిన

శంకర్ బ్రాండ్ సిమెంటుతో మీ ఇంటిని ఈ రోజే నిర్మించండి. పర్మిట్ల బెడద లేకుండా అన్నిచోట్ల సిద్ధంగా లభ్యమౌతోంది.

ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ మద్రాసు

సిబర్స్ ఆహ్వానము

"పార్శ్వముఖాలు చూచి తారల పేర్లు చెప్పండి"

గెలవండి

రు. 30,000

మొదటి బహుమానము	రు. 19,000
రెండవ బహుమానము	రు. 8,000
మూడవ బహుమానము	రు. 3,000

మీరు చేయవలసినది ఇదే:

మీ రిక్కడ చూచే పది పార్శ్వముఖాలు, ప్రముఖ భారతీయ తారలవి. "దీనిని ఎంట్రీఫారంగా ఉపయోగించండి" అని వ్రాయబడిన ఖాళీ ప్రదేశంలో, నంబరు 1. వద్ద, ఒకటవ పార్శ్వముఖం గుర్తుచేయబడిన తారపేరు వ్రాయండి. (ఉదాహరణకు: ఒకటవపార్శ్వముఖం నటి 'విమి'కి సంబంధించినదని మీరు అనుకొనినట్లయితే, ఖాళీ అంతెం జాబితా నం. 1.కి ఎదురుగా 'విమి' అని వ్రాయాలి.) ఈ విధంగా ఖాళీస్థానాన్ని ఒకటి నుంచి పది వరకు నింపాలి. ఆ తరువాత, మేము కోరిన యితర వివరాలతూడా పూర్తిచేసి సిబర్స్ సిగరెట్లు పదు ఖాళీ ప్యాకెట్లులను జతచేసి, పూర్తి చేయబడిన ఎంట్రీఫారాన్ని, క్రింద నివ్వబడిన చిరునామాలలో ఏదో ఒకదానికి పోస్టు చేయండి. ఇక్కడ 40 సినిమాతారల జాబితా యిస్తున్నాం. మీరు యిక్కడ చూచే పార్శ్వముఖాల పది మంది తారలు యీ జాబితాలోనివారే.

సినిమాతారల పేర్లు:

సుజిత్‌కుమార్, దేవానంద్, ఆచలా సచ్‌దేవ్, ఆమా, సంజయ్, ఆశాపరేఖ్, నిరూపరాయ్, మీనాకుమారి, శశికళ, షర్మిలా టాగూర్, పద్మిని, ప్రేమ్ చోప్రా, ఆశా, పరీయాత్, నయీదా ఖాన్, బిస్వజీత్, జయశంకర్, హర్షనాథ్, పి. కాంచన, వహీదా రెహమాన్, మాలాసిన్హా, అంజనీపాండ్రు, శశికపూర్, శాయ్‌రాబాను, ఫిరోజ్‌ఖాన్, ఇంద్రాణీ ముఖర్జీ, సిమి, కామినీ కౌశల్, విమి, నాజ్, బబిత, ముంతాజ్, సోనియాసాహ్నీ, జెబ్‌రహమాన్, ప్రాణ్, యం. రాజశ్రీ, కె. విజయనిర్మల, కృష్ణ, ఏ.వి.యం. రాజన్, వాణిశ్రీ.

ముఖ్య నియమాలు: ఎన్ని ఎంట్రీలు పంపినా, ఏ ప్రవేశకర్తకూడా ఒకటికంటె ఎక్కువ బహుమతులు పొందుటకు అర్హుడుకాడు. కౌరెక్ట్ సొల్యూషన్ పత్రికలలో ప్రకటించబడును. 18 సంవత్సరాలు వయసు దాటిన భారతీయులకు—భారత దేశంలో నివసిస్తున్నవారికే—యీ పోటీలో పాల్గొనే అర్హతగలదు.

సిగరెట్టు షాపులలో లభించే ఎంట్రీఫారాలు పూర్తి నియమాలను, నిబంధనలను తెలుపుతాయి.

ముగింపు తేది: నవంబరు 5, 1968 వరకు పొడిగించబడినది

ఇక్కడ కత్తిరించండి

దీనిని ఎంట్రీఫారంగా వుపయోగించండి

1.	6.
2.	7.
3.	8.
4.	9.
5.	10.

మీ ఎంట్రీలను 'సిబర్స్ ఫోటో' అని వ్రాసి క్రింద సూచించిన ది ఇంపీరియల్ టొబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆఫీసులకు పోస్టు ద్వారాగాని మరే విధముగాగాని అందచేయండి.

పోస్టు బ్యాగ్ 5029, మద్రాసు-1, పోస్టు బాక్సు 12, విశాఖపట్నం-1 పోస్టు బాక్సు 1620, కోయంబత్తూరు-18.

దయచేసి అచ్చు అక్షరములలో వ్రాయండి

పేరు .....

విలాసము .....

.....

.....

వయస్సు ..... వృత్తి .....

ఈ ఫోటో సిబర్స్ సిగరెట్లు తయారుచేయువారిచే ప్రోత్సాహింపబడినది.

ఈ ట్రాన్సిస్టర్ అన్ని ప్రసారకేంద్రాలనూ అతి స్పష్టంగా వినిపిస్తుంది

మైక్రో ట్యూనింగ్

మామూలు టార్చిబేటరీలు నాలుగింటితో పనిచేస్తుంది!

తాజూధర రు. 245/-

ఎక్సయిజు సుంకం కలిపి. అమ్మకం పన్ను మొ॥ అదనం

మర్ఫీ మినిమాస్టర్-3

దక్షిణ ఇండియాకు డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ మహమ్మద్ ఇబ్రహీం అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్. మద్రాసు—బెంగుళూరు — ఎర్నాకులం— హైదరాబాదు.

డీలర్లు. *లాల్‌బాగ్ ఎలెక్ట్రానిక్స్, 175/1, మౌంట్‌రోడ్, మద్రాసు—2. * యూనివర్సల్ ఏజెన్సీస్, 9, మౌంట్‌రోడ్, మద్రాస్—2. * వాణిఎలెక్ట్రికల్స్ అండ్ ఎంటర్‌ప్రైజెస్, 16, పి. టి. తిమ్మిచెట్టి, సంతకుర్. * శ్రీనివాస కార్పొరేషన్, ఏలూరురోడ్, విజయవాడ అండ్ పోర్టుగేట్, రాజమండ్రి. * ఆల్‌ఫైన్ రేడియోస్ 177/179 మౌంట్‌రోడ్, మద్రాసు—2. * హైదరాబాద్ రేడియోహౌస్, అబిడ్‌రోడ్, హైదరాబాద్. * యూనివర్సల్ రేడియో అండ్ ఎలెక్ట్రికల్ కంపెనీ, కృష్ణాభవన్ 11/57 మెయిన్‌రోడ్, విశాఖపట్నం—1. * సుడ్‌నిక్ & కంపెనీ, మెయిన్ రోడ్, గుంటూరు. * వెన్నారెడ్డి రేడియోహౌస్, మెయిన్‌రోడ్, తాడేపల్లిగూడెం, వ.గో. జిల్లా. *అసోసియేటెడ్ కమ్మర్షియల్ కార్పొరేషన్, [illegible], విజయవాడ. * విక్టర్ రేడియో & సౌండ్ కార్పొరేషన్, మెయిన్‌రోడ్, కాకినాడ. * రాజారాం & కం., శివాలయంవీధి, ప్రొద్దుటూరు.

గంటల పంచాంగం

శ్రీ శోభకృత్ సం. కార్తీక శు. చవితి 1968 సం. అక్టోబరు 25 శుక్రవారం శుక్ర: చవితి: ప. 2.23, జ్యేష్ఠ: ప. 7.56, వర్జ్యం: రా. 3.15 మొదలు 4.42 వరకు.

1968 సం. అక్టోబరు 26 శనివారం శని: పంచమి: ప. 11.29, మూల: ప. 5.53, వర్జ్యం: ప. 4.25 మొదలు 5.53 వరకు

ఆంధ్రపత్రిక

తుదిలేయని యొనరించిన
పరవళ యత్నియము తన మనంబునకగు ద
రాలునకు నవి సేయుకునికి
పరాయణము వరము దర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృత్ సం. కార్తీక శు. చవితి శుక్రవారం

ఐ. ఎన్. ఎస్. నీలగిరి

—:o:—

భారత దేశంలో ప్రదానంగా [illegible] తులలో యుద్ధ నౌకను [illegible] జలప్రవేశ మహోత్సవం జరిగింది ప్రధానమంత్రి ఈ ఉత్సవం జరిపారు. దానికి "నీల గిరి" అని నామకరణం చేశారు. భారత దేశం నౌకాబలం [illegible] గాక, భారత [illegible] గూడా చెప్పుకోతగిన [illegible]. భారత దేశం కూడా ప్రత్యేకమైన యుద్ధ [illegible] నిర్మించిన దేశమే. [illegible] కారణాల వలన [illegible] మూల పడితే [illegible] యుద్ధనౌక నిర్మాణం [illegible] మారుతుందంది. [illegible] యుద్ధనౌక నిర్మాణ [illegible] భారత్‌కు [illegible] చేసింది. ఇందులో [illegible] ఉంది.

భారత దేశానికి విమానబల, [illegible] బలాలతో పాటు పటిష్ట నౌకాబలం కూడా అవసరమైనది నిర్వివాదమైన విషయం ఈ విషయం ఇప్పుడు [illegible] ప్రధానంగా [illegible] దాదాపు 1000 మైళ్ళ విడివిగల సముద్ర తీరాన్ని సంరక్షించుకోవలసిన అవసరం ఉన్న దేశానికి పటిష్టమైన నౌకాబలం లేకుండా పని జరగదు. అయితే నౌకా బలాన్ని ఏ పద్ధతులలో నిర్మించు [illegible] విషయాన్ని ప్రభుత్వం వారు తేల్చుకోవలసి ఉన్నది. నౌకా బలం నిర్మాణం విషయంలో ప్రమత్తంగా ఉండటం తగదని పేరుగా చెప్పవలసిన అవసరం లేదు. చైనా వంటి దేశాలు అధికంగా సబ్‌మెరీన్‌లను చేర్చుకొంటున్నట్లు వింటున్నాము. బ్రిటిష్ వారు సింగపూర్ రేవును ఖాళీ చేసి పోవడానికి నిశ్చయించుకొన్నారు. మధ్యధరా సముద్రంలో రష్యా వంటి దేశం తన నౌకాబలాన్ని పెంచుకొంటున్నది. ప్రపంచ రాజకీయాల వంక చూస్తే ఎవరూ ఈ విషయంలో ఆదర్శసూత్రాలను చెరిగిపోని రోజులు రాలేదు అనిపిస్తుంది. అందువల్ల విశాలము, దీర్ఘము అయిన తీర రేఖ గల భారత దేశం ఆ తీరాన్ని గురించి, హిందూ మహా సముద్రాన్ని గురించి జాగ్రత్తగా ఆలోచించవలసి ఉంటుంది. ఈ ఆలోచనలు చేసేప్పుడు కల్పనా జగత్తులో గాక వాస్తవ జగత్తులో విలిచి, లోచి చదవం అవసరం. ఆ ఆలోచనలకు ఐ. ఎన్. ఎస్. నీలగిరి ప్రతీకగా అయితే, అది నిజంగా చారిత్రాత్మకమైన విషయం అనే చెప్పవలసి ఉంది.

—:o:—

చంద్రమండల యాత్రకు సన్నాహం

—:o:—

అమెరికా వ్యోమగాములు అంతరిక్ష పంచారం మూడు చోట్ల దిగివచ్చారు. ఆ పంచారం చంద్రమండలయాత్రకు సన్నాహంగా పేర్కొనబడుతున్నది. 1970 లో చంద్రమండలంలోకి మనుష్యులను దింపుతామని అమెరికా వారు అంటున్నారు. ఈ లోపల ఇంకా కొన్ని పనులు జరగవలసి ఉన్నట్లు చెప్పబడుతున్నది. భూమిచుట్టూ అయితే అమెరికా వారి వ్యోమ నౌకలు తిరిగాయి గాని, చంద్రుని చుట్టూ తిరగ లేదు. జాండ్ — 5 తో రష్యా వారు ఆ కార్యాన్ని సాధించారు. అమెరికా వారు రేపు డిసెంబరులో ఆ కార్యాన్ని సాధించడానికి పూనికి వహించనున్నట్లు తెలుస్తున్నది. అద్భుతగూడా రష్యా ప్రయోగానికి అమెరికా ప్రయోగానికి తేడా ఉండే అట్లు చెప్పబడుతున్నది. రష్యా వారి జాండ్ వ్యోమనౌకని నిర్మాణ సుష్యం చంద్రమండలం చుట్టూ తిరిగి మళ్ళీ పైకి తీసుకొని రావడం మొదలైన పనులను సాధించారు మనుష్యప్రయత్నం యొక్క విశిష్ట సామర్థ్యానికి దీనిని ఉదాహరణంగా చెప్పవచ్చు.

అయితే రష్యా వారి కృషిని గూర్చి తక్కువ చేసి చూడకూడదు వారిది అంతా గొప్ప కృషి. వారు ఏమి చేస్తున్నదీ ఎవరికీ తెలియదు. జాండ్—ప్రయోగం సందర్భంలో వారు ప్రదర్శించిన పద్ధతి ఇందుకు ఉదాహరణం. వారి సిద్ధాంతంలాగానే ఆచరణ కూడా "గప్‌చుప్" పద్ధతిలో సాగుతూ ఉంటుంది. అయితే ఇప్పుడు చంద్రమండలయాత్రను ఎవరు ముందు చేస్తారన్నది సమస్య కాదు. ఆ చంద్రమండల యాత్రకు అంతా సన్నద్ధమై ఉన్నదన్నదే విషయం.

ఇంత సాధించిన మానవుడు భూమికి కట్టుబడి, పరిమితమైన పరిధిలో ఆలోచనలు చేస్తూ తన కోసం, భూమినిగూడా అవిచ్ఛిన్న స్థితిలో ఉంచుతూ ఉండటం విచారాన్ని కలిగిస్తుంది ఈస్థితికి ఒక మూల అంతా వెలుగు, ఒక మూల అంతా చీకటి అన్న స్థితిగా ఉంది. ఒకప్పుడు మానవుడు చీకటినుంచి వెలుగులోకి రావాలని ఎంతగానో ఆకాంక్ష చేసి ఆ భావాన్ని "తమసోమా జ్యోతిర్గమయ" అంటూ గానం చేసి ఉన్నాడు. ఇప్పుడు విజ్ఞానం ఇంతగా పెరిగి, చంద్రమండల యాత్రకు మానవుడు సంసిద్ధుడై పోతూఉన్న తరుణంలోగూడా ఆ ఆకాంక్ష ఆకాంక్ష మాత్రం గానే ఉంటున్నది. అంతర్గ్రహ యాత్రలతోపాటు చీకటి నుంచి వెలుగులోనికి మానవ లోకాన్ని నడిపించే ఆలోచనకు గూడా మానవసమాజం పూనిక వహిస్తుందని ఆశిద్దాం. ఐక్య రాజ్యసమితి 23 వ వార్షికోత్సవం జరుగుతున్న ఈ సందర్భంలో ఇటువంటి ఆలోచనకు దిగడం ఎంతఅయినా ఉచితంగా ఉంటుంది.

1969 లో ప్రభుత్వ సెలవు దినాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 24: 1969 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినాలను ప్రభుత్వం ప్రకటించింది.

1969 సంవత్సరంలో అన్ని ఆదివారాలలూ, అన్ని వెల్లోని రెండవ శనివారాలు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినాలు. ఈ క్రింద పేర్కొన్న పండుగ దినాలలో గూడా రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినాలుగా ప్రకటించారు.

న్యూఇయర్స్ డే జనవరి 1 (బుధవారం) భోగి జనవరి 13 (సోమవారం) సంక్రాంతి జనవరి 14 (మంగళవారం) మహా శివరాత్రి ఫిబ్రవరి 15 (శనివారం) బక్రీద్ ఫిబ్రవరి 27 (గురువారం) హోలీ మార్చి 5 (బుధవారం) ఉగాది మార్చి 19 (బుధవారం) శ్రీరామనవమి మార్చి 27 (గురువారం) మొహరమ్ మార్చి 29 (శనివారం) మిలాద్—ఉన్—నబి మే 29 (గురువారం) స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15 (శుక్రవారం) జన్మాష్టమి సెప్టెంబర్ 4 (గురువారం) వినాయక చవితి సెప్టెంబర్ 15 (సోమవారం) మహాత్మాగాంధి జన్మ దినోత్సవం అక్టోబరు 2 (గురువారం) దుర్గాష్టమి అక్టోబరు 18 (శనివారం) విజయదశమి అక్టోబరు 20 (సోమవారం) దీపావళి నవంబరు 10 (సోమవారం) రంజాన్ డిసెంబరు 11 (గురువారం) క్రిస్మస్ డిసెంబరు 25 (గురువారం.)

ఈ క్రింది పండుగలు ఆదివారాలలో వచ్చి నందున వాటిని ప్రత్యేకంగా సెలవు దినాలుగా పేర్కొనలేదు.

రిపబ్లిక్ డే జనవరి 26, మహర్నవమి అక్టోబరు 19, నరక చతుర్దశి నవంబర్ 9.

పైన పేర్కొన్న పండుగ దినాలు గాకుండా ఈ క్రింద పేర్కొన్న పండుగ దినాలలో ఏ మూడింటినైనా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు సెలవులుగా (అప్షనల్ హాలిడేస్) వాడుకొనవచ్చు. జనవరి 15 కనుమ, మార్చి 4 హోలీ, మార్చి 28 మొహరం, మార్చి 31 మహావీర జయంతి, ఏప్రిల్ 4 గుడ్ ఫ్రైడే, ఏప్రిల్ 14 తమిళ సంవత్సరాది, జూన్ 27 రాబి—ఉన్—సానీ, ఆగస్టు 26 పోలా, అవని అవట్టం, ఆగస్టు 27 శ్రావణ పూర్ణిమ, ఆగస్టు 29 పార్సీ సంవత్సరాది, సెప్టెంబర్ 3 జన్మాష్టమి, అక్టోబరు 9 షబ్—ఇ—మిరాజ్, అక్టోబరు 27 షబ్—ఇ—బరాత్, డిసెంబర్—5 జనుకుల్‌పవా, డిసెంబర్ 19 వైకుంఠ ఏకాదశి, డిసెంబర్ 24 క్రిస్టమస్ ఈవ్, డిసెంబరు 26 బాక్సింగ్ డే.

ప్రభుత్వ ఆధిపత్యంలో వున్న పారిశ్రామిక సంస్థలకు పైన పేర్కొన్న సెలవు దినాలు వర్తించవు. ఆయా సంస్థల సెలవు దినాలు వేర్వేరుగా ప్రకటింపబడుతాయి.

—:o:—

శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ

ఏలూరు గొట్టపుబావుల నిర్మాణం సహకార సంఘం అధ్యక్షుడు

ఏలూరు, అక్టోబరు 24: ఏలూరు గొట్టపు బావుల నిర్మాణం, ఇరిగేషన్ సహకార సంఘానికి తొలిదపా డైరెక్టర్లుగా ఈ క్రిందివారు నియమితులయినారు. శ్రీయుతులు (1) కొమ్మారెడ్డి సూర్యనారాయణ ఎం. పి. (అధ్యక్షుడు) (2) ఎం. సీతారామదాసు (ఉపాధ్యక్షుడు) (3) ఏలూరు సహకారసంఘాల డివ్యూటీ రిజిస్ట్రారు (కోశాధికారి) (4) జిల్లా పరిషత్ అధ్యక్షుడు (5) వి. బంగారయ్య (6) కె.వి. నరసింహారావు, (7) కె. శ్రీనివాసరావు, (8) పి. విశ్వనాథరెడ్డి, (9) వి.ఎం. గోపాలకృష్ణమూర్తి, (10) సి.నాగభూషణం, (11) ఎం. సత్యనారాయణ (12) టి. రామకృష్ణయ్య (13) ఎం. కృష్ణారావు. వీరు పదవీ స్వీకారం చేసినప్పటి నుండి ఆరు నెలపాటు అధికారంలో వుంటారు.

పశ్చిమ గోదావరి కోపరేటివ్ షుగర్స్ సంస్థ

పశ్చిమ గోదావరిజిల్లా కోపరేటివ్‌షుగర్స్ లిమిటెడ్‌ను పునఃవ్యవస్థీకరించి పార్లమెంటు సభ్యుడు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణను ఆఫీసర్—ఇన్‌చార్జిగా ఆరు నెలపాటు నియమించారు.

—:o:—

వివిధ ప్రాంతాలలో నేతాజీకి జోహార్లు

అజాద్ హింద్ ఫౌజ్ రజతోత్సవాలు

విజయవాడ, అక్టోబరు 24: రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో అజాద్ హింద్‌ఫౌజ్ ప్రభుత్వ రజతోత్సవాలు కడు ప్రభావంగా ప్రజలు జరుపుకున్నారు. ప్రజాతంత్రవాదులు, జండా ప్రతిష్ఠాపనలు, సభల నిర్వహణలు పూలమాలల వేయడం మొదలయినవి జరిగాయి. ఉత్సాహంగా సభలలో ప్రసంగాలు ప్రసంగించారు.

జంగారెడ్డిగూడెం

పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెంలో అజాద్‌హింద్ తాత్కాలిక ప్రభుత్వ రజతోత్సవం సందర్భంగా విద్యార్థి పౌరస్కృతుల సంఘం సమావేశం జరిపింది.

శ్రీ ఆచంట సర్వేశ్వర్ పట్టాభిరామారావు అధ్యక్షత వహించారు.

శ్రీ అల్లూరి వేంకటవరహిపాత్రుడు ప్రసంగించారు. శ్రీ వెరుకూరి సుందరరావు సందేశ సమర్పణ చేశారు.

గణపవరం బ్లాక్

గణపవరం బ్లాక్ జనసంబంధశాఖ వారి ఆధ్వర్యంలో పై రజతోత్సవాలను జరిపారు. ఆటల పోటీలు, పక్షిత్రి పోటీలు జరిగాయి.

శ్రీ పేరిచర్ల భగవానులురాజు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ కె. వెంకటేశ్వరరావు స్వాగతం పలికారు.

శ్రీ కొవ్వూరి సూర్యప్రకాశరావు, శ్రీమతి సుంకర ప్రభ పరిషత్ అధ్యక్షులు ప్రసంగించారు. పోటీలలో విజేతలకు బహుమతులు యిచ్చారు.

కోవూరు

కోవూరు పంచాయితీ సమితి జనసంబంధ శాఖవారి ఆధ్వర్యాన అజాద్‌హింద్ ప్రభుత్వ రజతోత్సవం జరిగింది. సర్పంచ్ లోపు విజయ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ కోడూరి శ్రీనివాసులురెడ్డి అధ్యక్షులు బహిరంగసభ జరిగింది. శ్రీ బత్తిన వెంకటరమణారెడ్డి, శ్రీ ఎం. శంకరయ్య, శ్రీ బాబుపాలి ఎల్. కొండలరావులు ప్రసంగించారు.

శ్రీ శేర్‌బాబుపా అజాద్‌హింద్ ప్రభుత్వ సైన్యంలో తన అనుభవాలను పేర్కొన్నారు.

శ్రీ టి. వి. శేషయ్య వందన సమర్పణ చేశారు.

రాజమండ్రి

ఆంధ్ర ఎడిటర్ యూనియన్ సమీప అధ్వర్యాన అక్కడ అజాద్‌హింద్ ఫౌజ్ రజతోత్సవాలు జరిగాయి. బహిరంగసభలో సంఘం పెద్దలు ప్రసంగించారు. నేతాజికి శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీకాకుళం

జిల్లా జనసంబంధశాఖ వారి ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో అజాద్‌హింద్ ప్రభుత్వ రజతోత్సవాలు జరిగాయి. జిల్లా జడ్జి శ్రీ పి. శ్రీరాములు అధ్యక్షత వహించారు. శ్రీ ఆర్. ఎల్. ఎన్. దొర, శ్రీ తంగి సత్యనారాయణ, సుభాస్‌బాబు జీవితాన్నిగూర్చి ప్రసంగించారు. లెఫ్టినెంట్ ఎం. అప్పారావు తన అనుభవాలను వివరించారు.

శ్రీ టి. వి. సదాశివరావు ఒక వ్యాసం చదివారు. శ్రీ కె. వి. సుబ్బారావు కూడా ప్రసంగించారు.

శ్రీ టి. ప్రకాశరావు వందనసమర్పణచేశారు.

—:o:—

బి ఆర్ సేన్

బహుమతి

ప్రపంచ ఆహార సంస్థచే ఏర్పాటు

రోమ్, అక్టోబర్ 24: అత్యుత్తమ కృషి జరిపిన ప్రపంచ ఆహార సంస్థ కార్య నిర్వాహణాధికారికి ప్రతి సంవత్సరం "బినయ్ రాజన్ సేన్ బహుమతి"ని ఇవ్వాలని ప్రపంచ ఆహార సంస్థ నిర్ణయించింది. ఈ బహుమతి 2000 డాలర్ల విలువ గలిగి ఉంటుంది.

11 సంవత్సరాలపాటు ప్రపంచ ఆహార సంస్థ డైరెక్టర్ జనరల్ పనిచేసి పోయిన సంవత్సరం పదవీ విరమణ చేసిన శ్రీ సేన్ (భారత్) పేరిట ఈ బహుమతిని ఏర్పాటు చేశారు.

పారిస్‌లో శాంతి చర్చలు

27 వ తేదీనాటికల్లా కూడా పురోగతి లేని స్థితి

పారిస్, అక్టోబరు 24: వియత్నాం, ఉత్తర వియత్నామ్ ప్రతినిధుల మధ్య నిన్నటికి జరిగిన 27 వ సమావేశం ఎలాంటి ప్రగతి సాధించలేదని సమాచారం తెలుస్తోంది. వెల్లడించబడింది.

హనోయ్ ప్రతినిధి బృందం అధ్యక్షుడు ఎన్ థాంగ్ మాట్లాడుతూ నిన్న సంభాషణలో కొత్తదనం లేదు అని పేర్కొన్నారు.

సాయిగాన్ ప్రతినిధి బృందం అధ్యక్షుడు క్వాన్ థువ్ విలేకరులతో మాట్లాడుతూ ఉత్తర వియత్నామ్ పై అమెరికా విమానాలు బాంబులు వేయడం నిలిపివేయడం గురించి చర్చించి నట్లు తమ వాదాన్ని నిన్న సమావేశంలో పునరుద్ఘాటించామని చెప్పారు.

యుద్ధ విరమణ గురించి ఇటీవల ఉత్తర వియత్నామ్ మరికొన్ని సంప్రతింపులు జరుగుతున్నట్లు వినబడుతోంది. కాని నిన్న సమావేశం ద్వారా పరిశీలకులు కూడా ఆశాజనకమైన సూచనలేవీ కనిపించలేదు.

అమెరికా ప్రతినిధి విలేకరులతో మాట్లాడుతూ దక్షిణ వియత్నామ్‌పై బాంబులు కురిపించడం ఆపివేయడం గురించి ఉత్తర వియత్నామ్‌ను కోరామని చెప్పారు.

వచ్చే శుక్రవారం నాడు మళ్ళీ సమావేశం జరపాలని ఉభయ పక్షాలు అంగీకరించాయి.

—:o:—

కరంజియాకు జైలు శిక్ష

కోర్టు ధిక్కారణ నేరంపై

నాగపూర్, అక్టోబరు 24: "బ్లిట్జ్" (ఆంగ్లవారపత్రిక) సంపాదకుడు శ్రీ ఆర్. కె. కరంజియాకు కోర్టుధిక్కారం నేరంపై బొంబాయి హైకోర్టుకు చెందిన నాగపూర్ బెంచి 15 రోజుల సాదారణ జైలు శిక్ష విధించింది. ఈ శిక్ష అనుభవించడానికి శ్రీ కరంజియా స్వయంగా నాగపూర్‌వచ్చి పోలీసులకు స్వాధీనం అయ్యారు.

శ్రీ సంబూ దిపాండే ఎటేల తమిళ కులుకున్నప్పుడు, లోగడ తాము వ్రాసిన లేఖకు ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రత్యుత్తరాన్ని శ్రీ చవాన్ ముక్తసరిగా ఎస్తావించినట్లు తెలిపింది. శ్రీ సంబూ దిపాండ్కు ఎదురు మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి ముద్ద చర్చించ కూడా స్వీకారితంగానే జరిగినట్లు తెలిసింది.

కేంద్ర పరిణామాలను గూర్చి ప్రధాన మంత్రి శ్రీమతి గాంధి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు వర్ణించినట్లు తెలిసింది. ఈ విషయమై శ్రీ నిజలింగప్పకు, శ్రీ చవాన్‌కు మధ్య కూడా సమాలోచనలు జరిగాయి. ఈ చర్చలలో కేవలం విషయం పరిశీలనం మాత్రమే జరిగిందనీ, ఎలాంటి నిర్ణయాలూ జరుగలేదనీ తెలిసింది. (యు. ఎన్. ఐ.)

—:o:—

కేరళలో జనసంఘం వాలెంటీర్ల దార్శ

త్రివేంద్రం, అక్టోబరు 24: మంత్రి పాలయిరికెపై మల్లాపురం జిల్లాను కొత్తగా ఏర్పాటు చేయటంపై నిరసనగా కేరళలోని 133 నియోజకవర్గాలు చెందిన 133 మంది జనసంఘం వాలంటీర్లు మొన్న శనివారం సభ ప్రారంభమైనప్పుడు భవనం సమీపంలో దార్శ ప్రారంభించారు.

కాసియారంగు జిల్లాకు బయలుదేరి వచ్చిన జనసంఘ అధ్యక్షుడు శ్రీ పి. ఎన్ భరతన్, కార్యదర్శి శ్రీ రాజగోపాల్ నాయక్ పాల్గొని ప్రసంగించారు. దార్శ కార్యక్రమం రాత్రి గంటలపేపు జరిగింది.

"మత ప్రాతిపదికపై జిల్లాల నిర్మాణం చేయరాదు!" "మత వర్గాలను లొంగించండి" అంటూ వారు నినాదాలు చేశారు.

కేరళపై తొందరపడి కేంద్రం చర్య తీసుకోదు

— ఢిల్లీలో అభిజ్ఞవర్గాల వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 24: కొన్నివారం పర్యవసాన నిర్బంధాన్ని అర్థిస్తున్న అనుభవ సంఘటనలు మరో జరుగనంతగిన పైకి తీసుకోవడం కేరళ ప్రభుత్వం పై తొందరపడి చర్య తీసుకునే ఆలోచన కేంద్రానికి లేదని అధికార వర్గాలవారు నిన్న ఇక్కడ చెప్పారు.

సెప్టెంబర్ 19న కేరళ కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెకు సంబంధించి కేరళ ప్రభుత్వం వెలువరించిన తీరుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాన్ని పెంచడం దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్‌కి ఇష్టం లేదు. ముఖ్యమంత్రి శ్రీ ఈ. ఎం. ఎస్. నంబూద్రిపాడ్‌కు, దేశీయాంగ మంత్రికీ మధ్య నడిచిన ఉత్తరాల ప్రత్యుత్తరాలను అయిన (శ్రీ చవాన్) చూచినప్పుడు గడ్డుగా ఉంటారు.

శ్రీ నంబూద్రిపాడ్ ఎటేల తమిళ కులుకున్నప్పుడు, లోగడ తాము వ్రాసిన లేఖకు ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రత్యుత్తరాన్ని శ్రీ చవాన్ ముక్తసరిగా ఎస్తావించినట్లు తెలిపింది. శ్రీ నంబూద్రిపాడ్‌కు ఎదురు మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి ముద్ద చర్చించ కూడా స్వీకారితంగానే జరిగినట్లు తెలిసింది.

కేంద్ర పరిణామాలను గూర్చి ప్రధాన మంత్రి శ్రీమతి గాంధి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు వర్ణించినట్లు తెలిసింది. ఈ విషయమై శ్రీ నిజలింగప్పకు, శ్రీ చవాన్‌కు మధ్య కూడా సమాలోచనలు జరిగాయి. ఈ చర్చలలో కేవలం విషయం పరిశీలనం మాత్రమే జరిగిందనీ, ఎలాంటి నిర్ణయాలూ జరుగలేదనీ తెలిసింది. (యు. ఎన్. ఐ.)

—:o:—

ఈజిప్టుపై 2 ఇజ్రేలీ విమానాలకూల్చివేత

ఇస్మాలియాపై దాడి జరిగిన సందర్భంగా

కైరో, అక్టోబరు 24: ఈజిప్టు యుద్ధ విమానాలకు, ఇజ్రేల్ యుద్ధ విమానాలకు మధ్య నిన్న పోరాటం జరిగిన ఫలితంగా రెండు ఇజ్రేలీ విమానాలు కూలిపోయాయి. మరొక ఇజ్రేలీ విమానం దెబ్బతిన్నది.

ఇస్మాలియా నగరం పై ఇజ్రేలీ విమానాలు దాడి చేసిన సందర్భంలో పోరాటం సంభవించినదని ఈజిప్షియన్ సైన్యాధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

నిన్న మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో నాలుగు ఇజ్రేలీ యుద్ధ విమానాలు సూయజ్ కాల్వ దాటి స్మాలియా నగరం మీద దాడి చేశాయి. ఈజిప్టు విమానాలు వెంటనే ప్రతిఘటించి పోరాటానికి తలపడినవి, రెండు ఇజ్రేలీ విమానాలు కూలిపోగా మరొకటి దెబ్బతిన్నదని, ఈ పోరాటంలో పాల్గొన్న ఈజిప్టు విమానాలన్నీ తమ స్థావరానికి సురక్షితంగా తిరిగి వచ్చినవని సైన్యప్రకటనలో పేర్కొనబడింది.

కూల్చివేయబడిన రెండు ఇజ్రేలీ విమానాలలోని పైలెట్లు సూయజ్ కాల్వ తూర్పు గట్టు మీదకు గాలిగుమ్మటాల ద్వారా దిగిపోయారు.

ఒక ఇజ్రేలీ విమానం ఇస్మాలియా నగరం పై భాగంలోనే ప్రేలి తునకలై పోయింది.

ఇజ్రేల్ వివరణ

టెల్‌అవీవ్, అక్టోబరు 24: రెండు ఈజిప్టు మిగ్ ఫైటర్ విమానాలు ఇస్మాలియా ప్రాంతంలోని సినాయ్ ఎడారిలో తమ అదీనంలో వున్న గగన పరిధిని అతిక్రమించగా, తమ విమానాలు తరిమివేశాయని ఇజ్రేల్ సైనికి ప్రతినిధి ఒకరు నిన్న ప్రకటించారు.

తమ విమానాలన్నీ సురక్షితంగా స్థావరానికి తిరిగి వచ్చినవన్నారు.

రెండు ఈజిప్టు మిగ్‌ఫైటర్ విమానాలు సినాయ్ ప్రాంతంలో తమ గగన పరిధిని అతిక్రమించడానికి యత్నించగా ఇజ్రేలీ విమానాలు తరిమివేసినవనీ, అంతే తప్ప రెండు ఇజ్రేలీ విమానాలను కూల్చివేసినట్లు ఈజిప్టు సైన్యం ప్రకటన పూర్తిగా నిరాధారమైనదనీ ఇజ్రేలీ సైనిక కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది.

తమ విమానాలు సురక్షితంగా స్థావరానికి తిరిగి వచ్చినవని ఇజ్రేల్ సైనిక ప్రకటనలో తెల్పడింది.

ప్రమంగురం కాదతా దళి అధికారులకల్పివేత

నూతన నిర్బంధాలు మిత్వీర్య

న్యూఢిల్లీ, అక్టోబరు 24: నాగభూషణ భక్తతా దళాలకు చెందిన ముగ్గురు అధికారులు నాగపట్టణంలో గత నెలలో రాళ్ళ దాడులద్వారా విదేశాంగశాఖ ప్రతినిధి నిన్న ఒక ప్రకటనలో ప్రకటించారు.

భక్తతాదళానికి చెందిన ముగ్గురు అధికారులు జాడ తెలియడం లేదని గత నెలలో ప్రకటించారు.

కాని నాగభూషణలోని స్థానికులు మంచి తాజాగా అందిన సమాచారంబట్టి ముగ్గురు అధికారులు సెలవులో వుండగా ఆదివారంనాడు 'పికారు' పై వెళ్లిన సందర్భంలో ప్రమాదవశాత్తూ తుపాకి కాల్పులకు గురియై మరణించారనీ, గ్రామవాసులు వదిలివేయబడినదని విదేశాంగశాఖ ప్రతినిధి తెలియజేశారు.

—:o:—

స్పానిష్ పేలి నలుగురు దుర్మరణం

బైపూర్‌లో సంఘటన

బైపూర్, అక్టోబరు 24: నిన్న యిక్కడి కల్యాణ్‌జీ—కరస్తాన్‌పట్టి ఒక యింట్లో ఒక స్పానిష్ పేలి మంటలు వ్యాపించినందున శ్వాస క్రియకు అంతరాయం కలిగి ఒక కుటుంబంలో నలుగురు వ్యక్తులు మరణించినట్లు పోలీసులు నిన్న తెలియజేశారు. చనిపోయిన వారిలో ఒక పసిబిడ్డ, ఒక స్త్రీకూడా ఉన్నారు

స్పానిష్ టీ కాచుటందగ్గ ప్రమాదం సంభవించి ఆ సమయంలో కిరోసిన్ డబ్బాను నిప్పు అంటుకున్నది. పాగబట్టంగా వ్యాపించటం వల్ల కుటుంబ సభ్యులెవరూ బయటపడలేక పోయారు.

మంటలు అర్పివేయడానికి అగ్నిమాపక దళంవారు సుమారు ఒక గంటసేపు తంటాలు పడవలసి వచ్చింది.

మొన్న పట్నంలో బస్టు బోల్తా అగ్నిప్రమాదం సంభవించి ఏడు "కన్నా" ఇళ్ళు దెబ్బతిన్నాయి.

—:o:—

ఫక్కా ఒరాజ్ సమస్య

భారత్ సూచనలు

పాక్ సమాధానం

న్యూఢిల్లీ, అక్టోబరు 24: ఫక్కా బరాజ్ సమస్యపై పాకిస్తానీ ప్రభుత్వం నుంచి ఒక లేఖ అందినట్లు విదేశీ వ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు నిన్న వివరించారు.

ఈ సమస్యపై కార్యదర్శుల స్థాయిలో సమావేశం జరగాలని సూచిస్తూ భారత దేశం పంపిన ప్రతిపాదనకి బదులు ప్రత్యుత్తరం.

పాకిస్తాన్ ప్రతంలోని విషయాలు చెప్పడంవలనే విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి నిరాకరించారు. సుదీర్ఘమైన ఈ ప్రత్యుత్తరం ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ ఆయన తెలియజేశారు

—:o:—

చైనాకు పాక్ సైనిక ప్రతినిధి వర్గం

నవంబరు మొదటి వారంలో

ప్రయాణం

రావల్పిండి, అక్టోబరు 24: ప్రతిపక్ష బలాలు యుద్ధాన్ని ప్రతినిధివర్గాన్ని పంపనున్నట్లు పాకిస్తాన్ సంబంధ మొదటి వారంలో చైనాకు వెళ్ళి నట్లు సైనిక శాఖ నిన్న అక్కడ ప్రకటించింది.

ఏదాత, నవుకా, విమాన బలాలకు చెందిన ఇద్దరాధికారులుండే ఈ ప్రతినిధి వర్గానికి పాకిస్తాన్ సర్వసేనాధిపతి జనరల్ ఆగా మహమ్మద్ యాహ్యాఖాన్ నాయకత్వం వహిస్తారు.

జనరల్ యాహ్యా గత ఆరేళ్ళ మూసలో రష్యా సందర్శించారు.

దినఫలం

శుభవ్యవహారాలకు: అక్టోబరు 25 శుక్రవారం మధ్యాహ్నం 2—23 వరకు తదితి వుంటిదికాదు. తరువాత మంచిది. రాత్రి 7—56 నుండి నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది. 26 శనివారం మధ్యాహ్నం 11—29 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం 5—53 వరకు నక్షత్రం మంచిది తరువాత మంచిదికాదు.

ప్రయాణాలకు: అక్టోబరు 25 శుక్రవారం మధ్యాహ్నం 2—23 వరకు తిథి మంచిదికాదు తరువాత మంచిది రాత్రి 7—56 వరకు నక్షత్రం సామాన్యం (పరియోగం మంచిది కాదు) తరువాత మంచిది (పరియోగం సామాన్యం) 26 శనివారం మధ్యాహ్నం 11—29 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం 5—53 వరకు నక్షత్రం మంచిది

అన్ని దిక్కుల వారికి: అక్టోబరు 25—తేదీ మంగళవారం వృత్తి వ్యాపారాలలో ప్రగతి వృద్ధిని పొందగలరు. కీలు ఖనిజాలు జరిపే ఆర్థిక వ్యవహారాలన్ని బ్రహ్మాండంగా లాభగుతుంది. పెద్దవారి కూడా కొన్ని వ్యవహారాల్లో మీ సహకారాన్ని కోరవలసివస్తుంది. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. విలాసయాత్రలు చేస్తారు. విద్యార్థులు కొంచెం శ్రమ మీద స్థితార్థులు కాగలరు.

25_10_1968 శుక్రవారం
శ. సం. 1890 కార్తీక మాసం 3

మేషం

కొన్ని వ్యవహారాల్లో మీరు ప్రయోజనం పొందే క్రమం గురికాగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలలో జోక్యం చేసికోవడం తగదు. అందోళన కలుగుతుంది. భరణి నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

వృషభం

ఏ వ్యవహారంలోను ఆరంభంలో కనుపించిన అనుకూలత ఆఖరువరకు నిలవదు. సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. అందు నిమిత్తులను, కబ్జుకొంటారు. కృత్తిక నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

ఇతరుల మీద ఆధారపడి యే వ్యవహారమూ ప్రారంభించడం తగదు. ప్రయాణాలు శ్రమమీద పరిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో వికాకులు ఏర్పడతాయి. పునర్వసూ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. విరోధ కాలక్షేపాల్

కూ మ ము ళ్ళా నా లుగు అక్షింతలు

శ్రీ భార్గవ కంబైన్స్‌వారు నిర్మించబోతున్న ప్రథమ సాంఘిక చిత్రం "మూడు ముళ్ళా నాలుగు అక్షింతలు" షేక్‌వర్కు పూర్తి చేసుకుని ఈ నెల 20వ తేదీన సెట్ మీదికి వెళ్ళుటకు సర్వ సన్నాహాలు నడిపిడిగా జరుపుకొంటోంది. ఇందులో వాణిశ్రీ, అంజలిదేవి సుకన్య, కుమారి ఉమ, గీతాంజలి, రమాప్రభ జ్యోతిలక్ష్మి, శోభన్‌బాబు, చంద్రమోహన్, రామ్మోహన్, రాజనాల, నాగయ్య, చలం అర్జా రామలింగయ్య, రాజబాబు, సత్యనారాయణ మున్నగు తారాగణం ఉంటారు. నిర్మాత: శ్రీ వియ్యపు రామారావు, దర్శకత్వం: శ్రీ దుం మల్లికార్జునరావు, సంగీతం: శ్రీ ఎస్. రాజేశ్వరరావు, ఛాయాగ్రహణం: యు. రాజగోపాల్ బి. ఏ. వియ్యపు రామారావుగారు రచించినకథకు శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి సంభాషణలు వ్రాస్తున్నారు.

నాగకన్యవలలో చిక్కిన విక్రముడు

ఆంధ్రురాలయిన తన తల్లికి తిరిగి దృష్టిని ప్రసాదింపజేయగల శక్తి "నాగమణి"కి మాత్రమే కలదని తెలుసుకున్నాడు విక్రముడు కాని అది అంత సులభంగా దొరికేది కాదు నాగలోకంలోనే లభిస్తుంది. అందుకే తన చెలికానితో కలసి అన్వేషణకు బయలు దేరాడు. ఒక పెద్ద బిలం కనిపించింది. అందులోంచి లోనికి దూకాడు.విక్రముడు. కాని అక్కడ ఏం చూశాడు! జగన్మోహిని అయిన ఒక కన్య! ఆమె చెలికత్తెలు! అందమయిన విరజూచిన పూదోట! ఆ అందాల బరిని ఇతడిని వలచింది. ప్రుదయమిచ్చింది. అలా ఆ నాగకన్నియ ప్రేమ పంజరంలో బందీ అయ్యాడు విక్రముడు.

ఈ సన్నివేశం పి. ఎస్. ఆర్. పిక్చర్స్ నిర్మిస్తున్న "పేదరాసి పెద్దమ్మ" జానపద చిత్రం లోనిది. ఇప్పటికి 12 రీళ్ళు పైచిలుకు సాగింది. దీనికి దర్శకుడు గిడుగూరి సూర్యం, నిర్మాత పంజల సుబ్బారావు, ఇందులో కాంతారావు విక్రముడుగా, కృష్ణకుమారి నాగకన్యగా నటిస్తున్నారు.

"చెల్లెలికోసం" లో భారతి

"మా కూ మంచిరోజు లొచ్చాయి"

"హర హర విభూతిదాసులం.....
జంతర మంతర వేషులం.....
ఆటు తిరిగితేను ఆడవాళ్ళము.....
ఇటు మళ్ళితేను మగవాళ్ళము.....

కోసరాజు రచించిన ఈ పాటను ఘంటసాల, సుశీల పాడగా సెప్టెంబర్ 13న భరణిలో రికార్డు చేశారు. ఇది రాజబాబు నటిమాలతో చిత్రీకరిస్తారు.

బి.ఏ.సుబ్బారావుతో రత్నప్రభ, చెంచులక్ష్మి ఫీష్ మ చిత్రాలకు పనిచేసి, స్వతంత్రగాశివరాత్రి మహాత్మ్యం, సతిసావిత్రి, బాల నాగమ్మ కన్నడ చిత్రాలను నిర్మించిన దర్శకుడు, నిర్మాత పి. ఆర్. కొండిన్య ఇప్పుడు మొదటి సారిగా తెలుగు చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. దీనికి కథ స్క్రీన్‌ప్లే, దర్శకత్వం ఆయనే నిర్వహిస్తున్నాడు. 3 పాటలు చిత్రీకరించారు. మొత్తం 8 పాటలు. సుమారు 9 రీళ్ళు నడిచింది.

సంగీతం: ఎస్. హనుమంతరావు, కేమెరా: బి. డి. మాథుర్, మాటలు: రాజశ్రీ, పాటలు: కొసరాజు, రాశరధి, రాజశ్రీ, నృత్యం: జెమిని రాజు, నటీనటులు: కాంతారావు, రాజనాల, ధూళిపాళ, సత్యనారాయణ, రమణారెడ్డి, రాజబాబు, కృష్ణకుమారి మొదలగు వారు.

శ్రీ దేవి కంబైన్స్

పెద్దక్కయ్య, చిట్టిచెల్లెలు, చిత్రాలను సమర్పించిన శ్రీ దేవి కంబైన్స్ నిర్మాత శ్రీ తోటసుబ్బారావు తన తృతీయ చిత్రానికి పేపర్ వర్కు పూర్తి చేశారు. సంభాషణలు రీపినిసెట్టి వ్రాశారు. ఈ రాజాచిత్రానికిలో బరు 1వ తేదీన శ్రీ దేవి కంబైన్స్ ఆఫీసులో పూజ జరిగింది. శ్రీ ఎస్. త్రివిక్రమరావు ముహూర్తానికి కొబ్బరికాయ కొట్టారు. శ్రీ రాశరధి వ్రాసిన తొలిపాటకు శ్రీ ఘంటసాల సంగీతం సమకూరుస్తున్నారు.

కృష్ణ, కె. ఆర్. విజయ, గుమ్మడి, రేలంగి నర్సనారాయణ, పండరీబాయి, కృష్ణంరాజు రామ్మోహన్, అల్లురామలింగయ్య, ఛాయాదేవి ప్రభృతులు నటించే ఈ సాంఘిక కుటుంబకథా చిత్రాన్ని శ్రీ వేటేటి శివరామ్ డైరెక్టు చేస్తారు.

63 వ చిత్రానికి ప్రారంభం

అనేక చిత్రాలు విజయసౌరభం వహించిన విజయభవ్ ఇం. 63 వ చిత్రనిర్మాణం ప్రారంభించారు.

ఈ చిత్రంలో దర్శకుడిగా తన చిన్న తమ్ముని పరిచయం చేస్తున్నారు. ఈ చిత్రంలో కథానాయకుడు కొలనిన్నా. "శ్రీ ప్రకాశ్ పిక్చర్స్ ప్రొడక్షన్స్ నెం. 63" అని తాత్కాలికంగా పేరుపెట్టారు. కుముద్ చుగాని, ప్రేమేంద్రలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఎల్.బి. ఆనందజీలు సంగీతం.

"బాగ్దాద్ గజదొంగ" లో జయలలిత

అవీ - ఇవీ - అన్నీ

'ఎక్ కలీ ముస్కాయీ'

కొత్త తార "మీరా" అనే అమ్మాయిని వసంత్ జోగ్లేకర్ తన చిత్రం "ఎక్ కలీ ముస్కాయీ"లో పరిచయం చేస్తున్నాడు. ఈ చిత్రానికి కథానాయకుడు జాయ్‌ముఖర్జీ.

ఈ చిత్రం సెన్సారింగ్ పూర్తిఅయింది. పంచదీప్‌చిత్రా సమర్పణ తియబడిన యీ చిత్రానికి దర్శకుడు కూడా వసంత్ జోగ్లేకర్. ఈ చిత్రంలో మీరా ఒక స్కూలు బాలికగాను, ఆమె తండ్రిగా అశోక్‌కుమార్ నటిస్తున్నారు. ఇంకా మహమూద్, మాలి, సోంప్రకాష్, లలితాపవార్, నానా పాల్సీకార్, సుందర్ ప్రభృతులు నటిస్తున్నారు.

దీనికి సంగీతం మదనమోహన్, పాటలు రాజేంద్రకృష్ణ. నవంబర్‌లో యీ చిత్రం విడుదలవుతుంది.

'పంజాబ్, సింధ్ గుజరాత్, మరాఠా'

జాతీయగీతంలోని ప్రతీ కొంతభాగాన్ని చిత్రానికి శీర్షికగా యెన్నుకున్నారు. ఈ చిత్రానికి కథావస్తువు జాతీయ సమైక్యత. దీని నిర్మాత వసంత్ జోగ్లేకర్ రంగులతో తీయాలి అనుకుంటున్నారు. ఈ చిత్రాన్ని యెక్కువగా అవుట్‌డోర్‌లోనే తీయాలి అనుకుంటున్నారు. మొదట మరాఠీలో తీయాలని నిర్మాత అనుకున్నాడు. కాని దరిమిలా హిందీలోనే నిర్మించాలని నిర్ణయించుకున్నాడు.

ఇందులో సుందర్, ధుమాల్, ఆగా, కన్నయ్యలాల్ మొదలగువారు నటిస్తున్నారు

ఆరు 25 వేల రూపాయిల విలువైన సెట్

హిల్‌స్టేషన్‌లో ఒక గొప్ప ధనికుని ఇంట్లోని హాలుసెట్ ఒకదానిని నిర్మించటానికి ఆరు 25 వేల రూపాయలు ఏ. జి. ఫిలిమ్స్‌వారు వెచ్చించారు. వారి ప్రొడక్షన్ నెం. 5కు యీ సెట్ వేశారు. ఇందులో షాహిదారహమాన్ సునీల్‌దత్ నటిస్తున్నారు. ఈ చిత్రంలో షాహిదారహమాన్ గొప్ప ధనవంతుని కుమార్తెగాను, సునీల్‌దత్ పేదవానిగాను నటించారు. ప్రస్తుతం యీ సినిమా షూటింగ్ ఫిలిమ్‌స్టాన్ స్టూడియోలో జరుగుతుంది. షాహిదారహమాన్ తండ్రిగా రాజమెహ్రా నటిస్తున్నాడు. తండ్రి, కూతుళ్ళమధ్య వాగ్వివాదాన్ని షూట్ చేశారు. ఏటికే అల్పాతిథికవేళ రూపాయలసెట్ వేశారు. మెహమూద్, అరుణ యిరానీ, కామినీకౌశల్, లలితాపవార్ మొదలగు వారు యిందులో నటిస్తున్నారు. సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్‌లు సమకూర్చుతున్నారు.

శ్రీకృష్ణ పాండవీయం

రామకృష్ణ ఎస్. ఏ.టి. కంబైన్స్‌వారి "శ్రీ కృష్ణపాండవీయం" చిత్రం తిరిగి ఆంధ్రలో విడుదల చేయనున్నారు. ఇందులో ఎస్. టి. ఆర్. ద్విపాత్రాభినయం వున్నది.

తథా నాయకుడు

సామాంబరధరరావు దర్శకత్వం వహించి చేసిన "కథానాయకుడు" చిత్రం 12 రీళ్ళు పూర్తి అయింది. 3 పాటలరికార్డులయ్యాయి. ఎన్. టి. రామారావు, జయలలిత యీ చిత్రంలో నాయకనాయికలుగా నటిస్తున్నారు. ఇంకా యితర పాత్రలలో నాగభూషణం, ధూళిపాళ, రాజబాబు, కొండయ్య, బేబీ పద్మిని, బేబీమల్లిక్ మొదలగువారు నటిస్తున్నారు.

చెల్లెలికోసం

జయశ్రీ లక్ష్మీపిక్చర్సువారు "చంద్రకళ కథానాయికగా తీసిన చెల్లెలికోసం" ఈ వారంలో విడుదల అవుతున్నది. నవరాత్రి డాంటీలు తయారు చేసిన యీ చిత్రంలో రామ్మోహన్, కృష్ణలతో మరికొందరు కొత్తవారు కూడా నటిస్తున్నారు. రాజబాబు ముక్కామలలకు కూడా ముఖ్యమైన భూమికలున్నాయి.

ప్రియురికోసం 'క్లబ్'లో డ్యాన్సు

ప్రార్థన ఫిలిమ్సు నిర్మించే తాజాతెలుగు చిత్రంలో ఇటీవల 'అంబాసిడర్ హోటల్' సెట్ ఒకటి వేశారు. తాను మనసారా ప్రేమించిన యువకునికి రు. 10 వేలు అత్యవసరంగా కావలసివచ్చి తనకు ఇష్టంలేకపోయినా పాశ్చాత్య పద్ధతి నృత్యం చేసిన సన్నివేశములో విజయలలిత, మరికొందరు ఆంగ్లో—ఇండియన్ అమ్మాయిలు పాల్గొన్నారు. ఆ సందర్భంలో ఒక పాట చిత్రీకరించారు. దీనికి దర్శకుడు విశ్వనాథ్, నిర్మాత నాజం.

ఇండియన్ బాలె సెంటర్

మద్రాసు త్యాగరాయనగరులోని శ్రీకృష్ణ గాన సభ హాలులో 'యెంకి— నాయుడు బావ' నాటకం ఇండియన్ బాలెట్ సెంటర్ ఆధ్వర్యాన అక్టోబరు 2 రాత్రి ప్రదర్శించబడింది. దీనికి రచన — కిరన్, సంగీతం— బ్రహ్మానందం, దర్శకుడు— వేణుగోపాల్. ఇందులో ప్రతిభ, దేవిశ్రీ, కళావతి, సుమత, వేణుగోపాల్, భూసారపు, పైగర్ చంద్రారెడ్డి, బోణం ఆంజనేయులు, ఎన్. పెద్దన్న, ఎన్. ఎన్. దీక్షితులు ఎన్. వి. సుబ్బారావు, విజయబాబు, నటించారు. పెద్దన్న, శ్రీరాములు, కుమారి రమణ నేపథ్య గానం చేశారు. కీ. శే. నండూరి సుబ్బారావు ఎంకి పాటలు కొన్ని ఇందులో వినిపించారు.

లవ్-ఇన్-ఆంధ్ర

శ్రీ ఎస్. భావనారాయణ నిర్మిస్తున్న 'లవ్ ఇన్ ఆంధ్ర' చిత్రానికి సీనారే రచించిన 'అందం వున్నది పాల్లో అనండి' అనే పాటకు సత్యం స్వరకల్పన చేశారు. దీనిని పి. బి. శ్రీనివాస్ పాడారు. 'ఏడుకొండలవాడా' అనే మరో పాటను ఘంటసాల— ఎస్. జానకి పాడగా రికారు చేశారు.

'బంగారు సంకెళ్ళు'లో జమున - ప్రభాకరరెడ్డి

గ్రామ దేవతలు

సుగంధా పిక్చర్స్‌వారి గ్రామ దేవతలు చిత్ర నిర్మాణం కొనసాగుతున్నది. ఇందులో రేలంగి, జగ్గయ్య, చలం,రాజబాబు, రాజసులోచన,గిరిజ, మొదలగువారు నటిస్తున్నారు. దర్శకుడు : సి. ఎస్. రావు సంగీతం : పెండ్యాల.

సింహ స్వప్నం

ఎస్. భావనారాయణ తీయనున్న "సింహస్వప్నం" అనే చిత్రానికి రచయిత జి. వి. జి.సి మాయలు రాయుడావి నిర్ణయించుకున్నారు. ఈ జానపద చిత్రానికి ఎస్. దక్షిణామూర్తి సంగీతం సమకూర్చుతాడు. తోగట సత్యనారాయణకు దక్షిణామూర్తి సంగీతంలవచేశాడు.

ప్రార్థన ఫిలిమ్స్ ప్రొడక్షన్ నెం. 1 లో ఎం. అప్పారావు, రాజబాబు, విజయలలిత

చిత్ర సమీక్ష :

బాగ్దాద్ గజదొంగ

నేటి ఉదయం ఆంధ్రప్రదేశ్‌లో విడుదలైన పద్మ గౌరి పిక్చర్స్‌వారి "బాగ్దాద్ గజదొంగ" చిత్రాన్ని నేడు విజయవాడలో వినోద పిక్చర్ ప్యాలెస్‌లో పత్రికల వారికి చూపించారు.

ఎస్. టి. రామారావు, ముక్కామల, పద్మనాభం, రాజనాల, రేలంగి, అల్లురామలింగయ్య, నల్లరామమూర్తి, జయలలిత, సుందరీబాయి, విజయలలిత, గీతాంజలి ప్రభృతులు నటించిన ఈ చిత్ర దర్శకత్వం యోగానంద్. సంగీతం టి. వి. రాజు, పాటోగ్రఫీ జి. కె. రాము, రవికాంత నగాయిచ్.

ట్రిక్ ఫొటోగ్రఫీ, కత్తి యుద్ధాలు, ఇంద్రజాలాలు, డాన్సులు మరి అన్ని హంగులతో కాంక్షేపానికి చూడదగిన చిత్రం బాగ్దాద్ గజదొంగ.

ఈ చిత్రం ఆంధ్రలో రాయల ఫిలిమ్స్ ద్వారా విడుదలైంది.

పిల్లలకు—పెద్దలకు చిలుకరించితమైన బాగ్దాద్ "గజదొంగ"కు సంబంధించిన రకరకాల సన్నివేశాలతో ఈ చిత్రాన్ని మనోజ్ఞంగా చిత్రీకరించారు. పద్మనాభం, నల్లరామమూర్తి హాస్యం ప్రేక్షకులను అలరిస్తుంది. జయలలిత, రామారావు నటనతో పాటు, రకరకాల బాగ్దాద్ నృత్యరీతులు ఈ చిత్రంలో ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు.

—గాంధీ.

నటుడు ధూళిపాళ

పౌరాణికాలలో పౌరాణికుడుగా, దుర్యోధనుడుగా, జానపదాలలో మహారాజుగా, మంత్రిగా, సాంఘికాలలో పోలీసు అధికారిగా, హరిదాసుగా, వివిధ పాత్రలను ప్రతిభావంతంగా పోషిస్తూ ఆంధ్రప్రేక్షకుల ప్రశంసా పరంపరలు అందుకుంటున్న నటుడు ధూళిపాళ ఇప్పుడు విడుదల కానున్న సుమారు పది చిత్రాలలో కనుపించబోతున్నాడు.



"పేదరాసి పెద్దమ్మ కథ"లో సుజాత, కాంతారావు

నృత్యదర్శకత్వానికి పద్మినీ అంగీకారం

గురుదత్ ఫిలిమ్స్‌వారి తాజా యూస్టమన్‌రంగుల చిత్రంలో. పద్మినీ కథానాయికగా నటించటమేగాక ఆ చిత్రానికి నృత్యదర్శకత్వం వహించడానికి కూడా అంగీకరించింది. అయితే యీసారి తాను నటించే నృత్యానికే దర్శకత్వం వహిస్తుంది. ఈ చిత్రంలో పద్మినితో కథానాయకుడుగా సంజీవకుమార్ నటిస్తున్నాడు. సంజీవకుమార్ దొంగగా నటిస్తున్నాడు.

ఈ కథకు ఆధారం ఆలివర్ ట్విస్ట్,ఉల్లాస్, జీవన్, మెహమూద్ మొదలైనవారు నటిస్తున్నారు. ఆత్మారాం దర్శకుడు. శంకర్ జైకిషన్‌లు సంగీతం తయారు చేస్తున్నారు.

అడుర్తి సుబ్బారావు చిత్రంలో వహీదారహమాన్

'రోజులు మారాయి' తెనుగు చిత్రంలో నాట్యంచేసి, రోజులుమారి ప్రఖ్యాత హిందీతార అయిన వహీదా రహమాన్‌ను బాబూ మూవీస్ ఇంటర్నేషనల్స్ తీసే హిందీ చిత్రానికి అడుర్తి సుబ్బారావు 'బుక్' చేసినట్లు తెలుస్తోంది.

ఈ చిత్రంలో కథానాయకుడు సునీల్‌దత్, ఈ హిందీ చిత్రానికి మళయాళ చిత్రం అగ్నిపుత్రి చిత్రం ఆధారం. ఈ చిత్రానికి డైలాగ్స్ ముఖరాం శర్మ. దర్శకుడు : అడుర్తి సుబ్బారావు, సంగీతం : లక్ష్మీకాంత్ ప్యారేలాల్ పాటలు : ఆనంద్ బక్షీ.

ముహూర్తబలం

కష్టతికోద్రేకానికి లోనై విచక్షణాశక్తి గోల్పోతే ఎలాంటి విషమ పరిణామాలు రాగలవో చూపించాలన్న ఆశయంతో రూపొందించబడుతున్న చిత్రం ఇది. ఇందులో పద్మశ్రీ నాగయ్య కృష్ణ, నాగభూషణం, రాజబాబు, జమున, విజయనిర్మల, సూర్యకాంతం మున్నగు నటీనటులంతా పాల్గొంటున్నారు. దీనికి కథ—తురైయూర్ మూర్తి, రచన— ముళ్ళపూడి, సంగీతం— మహదేవన్, కెమెరా— లక్ష్మణ గోరే, , దర్శకుడు— ఎం. మల్లిఛార్జునరావు, నిర్మాణసంస్థ— ఎం. వి. ఆర్. పిక్చర్సు. ఇప్పటికి 12 రీళ్ళు నడిచింది.

సురేశ్ మూవీస

రాముడు భీముడు, స్త్రీజన్మ, శ్రీకృష్ణ తులాభారం వంటి విజయవంతమయిన చిత్రాలను నిర్మించిన డి. రామానాయుడు ఇప్పుడు ఒక జానపద చిత్రం నిర్మిస్తున్నారు. కొడైకెనాల్‌వద్ద రమణీయమయిన ప్రకృతి పరిసరాలలో అవుట్‌డోర్ షూటింగ్‌తో ఈ చిత్రం నిర్మాణం ప్రారంభమయింది. పది రోజులపాటు సాగిన షూటింగ్‌లో సుమారు రెండురీళ్లు పైచిలుకు వచ్చింది. తిరిగి వాహినీ స్టూడియోస్‌లో అక్టోబరు 15 నుంచి అందంగా తీర్చిదిద్దిన సెట్‌పై షూటింగ్ రెండవ షెడ్యూలు ప్రారంభించారు.

చిత్రంలో ఏడు పాటలున్నాయి. నాలుగు రికార్డయాయి. అవుట్‌డోర్‌లో రెండు చిత్రీకరించారు. సంగీతం —మాస్టర్ వేణు, కథ—కె. వి. శ్రీనివాసన్, డైలాగ్స్—సముద్రాల (జూ), దర్శకుడు—విమ్సూ.

చిత్రంలో కథానాయకుడుగా కాంతారావు, అతనిని ప్రేమించిన ఇద్దరు అక్కచెల్లెండ్ర పాత్రలలో విజయనిర్మల, విజయలలిత నటిస్తున్నారు.

అన్నదమ్ములు

దాగుడు మూతలు, పెండ్లిపిలుపు, ప్రేయసి వేటు మాస్టారు చిత్రాలు నిర్మించిన డి. భావనారాయణ ఇప్పుడు డి. బి. ఎన్. డేగ ఫిలిమ్సు పేరిట డి. రామగోపాలరెడ్డితో కలసి అన్నదమ్ములు సాంఘిక చిత్రం నిర్మిస్తున్నారు. పదిరీళ్ళపైగా నడచిన ఈ చిత్రానికి దర్శకుడు పి. రామచంద్రరావు. ఇందులో కృష్ణ, చంద్రమోహన్, రాంమోహన్, విజయనిర్మల, సంధ్యారాణి, చంద్రకళ, వగైరాలు నటిస్తున్నారు.

పాటలు—ఆరుద్ర, కొసరాజు, నారాయణరెడ్డి, దాశరధి, మాటలు—భమిడిపాటి, సంగీతం—మహదేవన్. రెండు పాటలు రికార్డయినవి. ఒకటి చంద్రమోహన్, చంద్రకళలతో చిత్రీకరించారు. ఇది దాశరధి రచించిన పాట.

రాష్ట్రపతి రజతపతకం సంపాదించుకున్న మురప్పెన్ అనే మలయాళ చిత్రం దీనికి ఆధారం.

దిలీప్, సయిరాబానోల బెంగాళీ చిత్రం

హిందీతార దంపతులు దిలీప్‌కుమార్, సయిరాబానోలు బెంగాళీ చిత్రంలో నాయికా నాయకులుగా నటించటానికి ఒప్పుకున్నారు. వీరికి తపనసిన్హా దర్శకత్వం వహిస్తాడు. చిత్రంపేరు "సగీనా మహతో". దీనికథ కతిమ్మా బెంగాలీలో ప్రచురించిన అనిల్ ఘటక్. సుమిత్రాచ్యాల్‌లు కూడా యిందులో సమానంగా గల పాత్రలను ధరిస్తారు.

డిసెంబరులో షూటింగ్ ప్రారంభిస్తారు.

"అర్ధరాత్రి"

హైదరాబాద్ మూవీస్‌వారు నిర్మించిన అర్ధరాత్రి" సస్పెన్స్ చిత్రం సెప్టెంబరు 24వ తేదీన రీ రికార్డింగు కూడా ప్రారంభం అయింది.

అడుగడుగునా అనిశ్చిత్తిని కలిగిస్తూ, తెలుగు చలన చిత్రసీమకు ఇంతవరకు తెలియనటువంటి ఒక కొత్తకథ "అర్ధరాత్రి" పేరిట రోజుల్లో, సరిగ్గా అర్ధరాత్రి వేళ జరిగే సంఘటనం పైనే కథ నడుస్తుంది.

నేటి అందాలతార "భారతి" తొలిసారిగా పరిచయం అయిన చిత్రం "అర్ధరాత్రి" భారతి నాయికగా, జగ్గయ్య నాయకుడుగా నటించిన ఈ చిత్రంలో రమణారెడ్డి, నరసరావు, రావి కొండలరావు ప్రభృతులు ప్రధాన పాత్రలు ధరించారు. అంతేగాక మరో ముగ్గురు సుందరాంగులు రాధిక, ఉషాకుమారి, కల్పన మూడు ముఖ్యపాత్రల్లో కన్పిస్తున్నారు. నాగయ్య, బాలయ్య అతిథులుగా కన్పిస్తారు.

ఆరుద్ర రచనతో, దాశరధి, కొసరాజు, ఆరుద్రగారల పాటలతో, వేణు సంగీతంతో, వీరప్ప ఎడిటింగ్‌తో, సత్యనారాయణ హాట్ గ్రఫీతో శ్రీ సాంబశివరావు దర్శకత్వాన రూపొందించిన ఈ చిత్రం త్వరలోనే విడుదలవుతుంది. ఈ చిత్రానికి నిర్మాత శ్రీ గంగా ధరరావు.

ప్లాట్‌ఫారమ్ టికెట్ పెట్టెనిండా డబ్బు

స్మగ్లర్ జస్టు, డైమండ్స్ వ్యాపారమత్స్య లవాడెయి కుదిరాయి. "ఈ గులాబిపువ్వు పెట్టుకొని హాల్లో కూర్చోండి మీకు డబ్బు దొరుతుంది".

"థాంక్యూ...నెక్స్ట్ స్టేటప్ లక్షరూపాయల వజ్రాలు దొస్తా..." అంటూ రోజాపువ్వును కోటుకు పెట్టుకొని హాల్లోకి వచ్చాడు వ్యాపారి.

హాలంటే క్లబ్బు. బజారూగా పుంజుకుని అక్కడ వ్యవహారం. ఆడ రకి సీటుకొరకు ముందుకు సాగుతున్నాడతను అప్పుడే లోపలకు వచ్చారు ప్లాట్‌ఫారం సరుదాస్—పువ్వును. పాపం చూడకుండా గుద్దాడు వ్యాపారి "సారీ" అన్నాడు దాసు. అతను వెళ్లిపోయాడని క్రిందపడిన రోజాపువ్వును గమనించకపోయాడు. దాసుదృష్టి దానిమీద పడింది. గబుక్కున అందుకున్నాడు. 'ఛప్పా—పువ్వు—డైస్‌గా కోటుకు తగిలించు అన్నాడు కనరుబుంటూ తగిలించింది పువ్వు పువ్వును.

"మిస్ మేనేజిమెంట్—పెద్ద కోట్యేరుణ్ణి వచ్చానే—ఏం కావాలి అని అడగలేం ? —

"నబ్బు మీ అత్తగారిదా పాస్"—ప్రక్కనేవున్న ప్రేమజంటలోని భాస్కర్ అనే యువకుడు అడిగాడు.

"నేను జాలంపల్లి జమీందార్ మిస్టర్ దాస్— ప్రపంచమంతా చుట్టొచ్చాను — అంటూ వారి ప్రక్కన జేటాయించారు. "ఎక్స్‌క్యూజుమీ... ఈవిని నా సెక్రటరీ మిస్ చార్లెట్..." అంటుండగానే సూట్‌కేస్‌తో వోయువతి దాసుని స్వాగతించింది 'ఆగండి ఆమెరికానుంచి ట్రంకాల్ వచ్చినట్లుంది" అంటూ ఆమె దగ్గరకు వెళ్లాడు. "సన్నని పిలవగానే నా ఒళ్ళంతా గిజగిజ అయిపోయిందనుకో డార్లింగ్...నీది అమెరికాయా?' "వంకాయ్...షటప్...ఇదిగో తీసుకో" అంటూ సూట్‌కేస్ అతని మొహాన పడ ఎగిరిపోయింది. సూట్‌కేస్ తెరచిన దాసుకు మతిపోయింది. డబ్బు! పెట్టెనిండా డబ్బు ప్రపంచమంతా ఒక్కసారి గిర్రున తిరిగింది

ఈ సన్నివేశం మోడరన్ థియేటర్స్‌వారి 106వ చిత్రం "ఎవరు మొనగాడు ?"లోదిది.

"ఎవరు మొనగాడు?" లో కాంతారావు, జానకి

Kirloskar 1ఎమ్ డీసెల్ ఎంజిన్ ఎంతో వివిధోపయుక్తమైనది. మనం దానిని కొన్నందుకు నాకు సంతోషంగా వుంది!

అవును,నా కిర్లోస్కర్ టైప్ 1ఎమ్ డీసెల్ ఎంజిన్ నాకు ఎక్కువగా లాభాలను తీసుకు వస్తుంది.



1 ఎమ్, 10 హార్స్ పవర్. వాటర్ కూల్డ్ డీసెల్ ఎంజిన్

కిర్లోస్కర్ 1 ఎమ్, 10 హార్స్ పవర్ ఎంజిన్ పంపింగ్ సెట్ యొక్క సహాయముతో నా పొలమునకు నీరు పెట్టుకొని నేను సమృద్ధిగా పంటను పండించాను. దాని తీరిక సమయంలో, ఆ ఎంజిన్‌నే ధనార్జనకై ఇతర పనులకు ఎల్లాగ వాడాలో కిర్లోస్కర్. యొక్క ఉచిత సాంకేతిక సర్వీస్ నాకు తెలిపింది.





అత్యుత్తమమైన డీసెల్ ఎంజిన్‌లను తయారుచేయువారు:

కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లి.,

రిజిస్టర్డ్ ఆఫీసు: ఎల్ఫిన్‌స్టన్ రోడ్, కర్కీ, పూనా 3 (ఇండియా)

TOM & BAT KO: 6715 TEL

...ంచం తీసుకున్న ...స్. ఐ. అరెస్టు

...ర్నూలు జిల్లాలోని ...డూరు లో

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 24 : విష ...యోగం కేసు సందర్భంలో ఒక వ్యక్తికి ...యం చేయటానికై 300 రూపాయలు ...చం పుచ్చుకొన్న వెంటనే కర్నూలు జిల్లా ...గూడూరు పోలీసు స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ కె. కుశాల్‌సింగ్‌ను పట్టుకున్నారు.

భూసారం పరీక్షకు సంచార కేంద్రాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 : ఆహార మంత్రిత్వ శాఖకు చెందిన క్షేత్రవిభాగం వారు భూసారాన్ని పరీక్షించే పెక్కు సంచార కేంద్రాలను త్వరలోనే గ్రామీణ ప్రాంతాలలో ప్రారంభిస్తారు.

ఈ కేంద్రాలు ఒక గ్రామంనుంచి మరొక గ్రామానికి వెడుతూ భూసారాన్ని ఎక్కడికక్కడ పరీక్షించి రైతులకు వెంటనే ఫలితాలను తెలియపరుస్తాయి.

పంట పుష్కలంగా పండించేందుకు తగ్గ సంతతి పరిణామంలో రైతు ఎరువులను ఉపయోగించడానికి ఈ ప్రయోగాలు తోడ్పడుతాయి.

దేశంలోని వివిధ ప్రాంతాలలో సర్వసాధన సంపత్తితో ఏర్పాటయిన 36 సంచారక కేంద్రాలు ఇప్పుడు సాలుకు 500000 నమూనాలను పరీక్ష చేస్తాయి.

1970 నాటికి ఇవి సాలుకు 20 లక్షల నమూనాలను పరీక్ష చేయగలవు.

(యు. ఎన్. ఐ.)

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈనెల 23న హైదరాబాదు జూబ్లీ హాలులో గాంధి శతజయంతి ఉత్సవాల సందర్భంలో ఏర్పాటైన గోష్ఠికి ప్రారంభోత్సవం చేశారు

'ఘరానా' దొంగలు

బెంగుళూరు, అక్టోబరు 24 : అలవాటు తప్పించుకోడం చాలాకష్టం. ఒక సినిమా నిర్మాత డిస్ట్రిబ్యూటర్ అయిన వ్యక్తి ఇళ్లల్లోబడి దొంగతనంచేస్తూ దొరికిపోయాడు. కారణం అంతటి నిర్మాత దర్శకుడు అవక మునుపు ఈ వ్యక్తి ఆరితేరిన దొంగ. పోలీసులు ఈ ఘరానా దొంగను పట్టుకుని 8 ఇండ్లలో దొంగతనం చేసిన నేరాలను ఇతనిపై ఆరోపించారు. ఈ ఘరానా దొంగ ఒక అసిస్టెంటు పోలీసు కమిషనర్ ఇంట్లో కూడా పడ్డాడట. ఈ నిర్మాత మాజీ నేరస్థుడు. ఈ విషయాన్ని విలేఖరులకు పోలీసు కమిషనర్ ఎమ్. ఖాదిర్ అలీ ప్రకటించారు.

ఈయన ఈ నవంబర్ నెలలో రిటయిరై పోతున్నారు. అంతకు ముందే నిల్వఖాతాలో వున్న కేసులన్నీ ముగించాలని ప్రయత్నం. పోలీసులు ఒక 'పడుచుపిల్ల' పై కూడా దొంగతనం నేరాలున్నందువల్ల అన్వేషణ సాగిస్తున్నారు. ఈమెపై కన్నడతార రేవతి కళ్యాణకుమార్ ఆమె తల్లి సరోజమ్మలు ఫిర్యాదు చేశారు. వారి మద్రాసు ఇంట్లో ఆ పని పిల్ల దొంగతనంచేసిందట.

ఒక ఉత్తర భారతీయ యువకుడు చాలా "చిన్న" వస్తువులే దొంగతనం చేస్తూ పట్టుబడ్డాడు. ఈ యువకుడు చాలా భాషలు తెలిసినవాడు. చక్కగా పాటలు పాడుతాడు. ఇతనుమంగ్‌ళూర్‌లో ఒక స్కూటర్ దొంగతనం చేశాడు. కూర్గ్‌లో కూడా స్కూటరే దొంగతనం చేశాడు. మైసూర్‌లో లారీని, బెంగుళూర్‌లో మోటార్ సైకిళ్లను హస్తగతం చేసుకున్నాడు.

కేరళలో మలప్పురం జిల్లావల్ల తీర రక్షణకు ప్రమాదం

అఖిలభారత జనసంఘ్ కార్యదర్శి హెచ్చరిక

మద్రాసు, అక్టోబరు 24: కేరళ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేయదలచిన మలప్పురం జిల్లా ఏర్పడితే ముహమ్మదీయుల ప్రాబల్యంగల మలబార్‌కోస్తా, మహమ్మదీయులేవున్నలక్క దీవులనడ తీర రక్షణకు తీవ్ర ప్రమాదం ఏర్పడగలదని అఖిలభారత జనసంఘ్ కార్యదర్శి శ్రీ పి. పరమేశ్వరన్ నేడిచ్చట హెచ్చరించారు.

చైనా పాకిస్తాన్‌లతో పొత్తుకలిగివున్న అతివాద కమ్యూనిస్టు మిశ్రమ మంత్రివర్గం కొనసాగించటానికి ఒక ప్రత్యేక ప్రాంతం నెంకొల్పుకొనటానికే కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ యీ జిల్లాను ఏర్పాటు చేస్తున్నారు. అని విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

మోస్లిలిస్టాన్‌ను ఏర్పాటు చేయాలన్న పురాతన నినాదానికి యీ జిల్లా ఏర్పాటు ప్రతిబింబం. చైనా—పాకిస్తాన్‌ల పొత్తును పోలివున్న కేరళ మార్క్సిస్టు—ముస్లింలీగ్ సయోధ్య కారణంగా యీ కొత్త జిల్లా ఏర్పాటు జరుగుతూన్నది. ఇది జాతీయ సరిహద్దు రక్షణ సమస్య. కాబట్టి దేశంలోవున్న ప్రతి దేశభక్తుడు దీనిని వ్యతిరేకించాలి.అని పరమేశ్వరన్ అన్నారు.

రెంటు కొత్త జిల్లాలను ఏర్పాటు చేయటం జరగుతుందని ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ శాసన సభలో చేసిన ప్రకటనలో కొత్తదిమీ లేదు. అయితే ఏ ప్రాతిపదికపై యీ నిర్ణయం చేశారో ముఖ్యమంత్రి వివరించి వుండవలసింది.

మలబార్‌లోని ముస్లిం అధిక సంఖ్యాకులకు ఒక కొత్త జిల్లా ఏర్పాటు చేయగలని ముస్లింలీగ్ పట్టుబట్టిన విషయం తెలిసినదే. ప్రతిపక్షాలనుండి యీ ప్రతిపాదనకు వచ్చిన తీవ్రమైన వ్యతిరేకతను అణచటానికి మల్నాడ్ అనే పేరుతో క్రైస్తవజిల్లాను ఏర్పాటు చేయాలని శ్రీ నంబూద్రిపాద్ ప్రకటించారు అని ఆయన అన్నారు.

కేరళలో నిన్న మార్క్సిస్టులు జరిపిన ఆందోళనను ప్రస్తావించి ఆ పార్టీ సజలనుండి సహచర పార్టీలనుండి ఎంతగా ఏకాకి అవుతున్నదో యీ ఆందోళన జరిగిన పద్ధతే నిదర్శనం అని కూడ శ్రీ పరమేశ్వరన్ పేర్కొన్నారు.

—:o:—

పంజాబ్ ప్రభుత్వ డాక్టర్లకు ప్రైవేటు ప్రాక్టీసు అవకాశం

చండీఘర్, అక్టోబరు 24 : పంజాబ్‌లోని 9 వందల మంది ప్రభుత్వ డాక్టర్ల ప్రైవేటు ప్రాక్టీసును రద్దుచేసి, తద్వారా వారికి కలుగబోయే నష్టానికి పరిహారంగా భత్యం యిస్తామని గత జూన్‌లో గిల్ మంత్రివర్గం చేసిన నిర్ణయం అమలును వాయిదా వేయాలని పంజాబ్ గవర్నర్ సంహోదారుల మండలి నిన్న నిర్ణయించింది.

కొన్ని లక్షల రూపాయల మేరకు ఉండగల యీ భత్యాన్ని ప్రజలపై అదనపు పన్ను వేయకుండా చెల్లించే స్థితిలో ప్రభుత్వం లేనందున ఈ నిర్ణయం జరిగినట్లు చెప్పబడుతున్నది.

గిల్ మంత్రివర్గం నిర్ణయాన్ని అమలు పరిస్తే సాలీనా డాక్టర్లకు యిచ్చే జీతాలు 64 లక్షల రూపాయలకు పెరగగలవని, ఈ ఖర్చుకోసం ప్రభుత్వంవద్ద మిగులుద్రవ్యం లేదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఫిబ్రవరిలో మధ్యంతర ఎన్నికలు ముగిసే వరకు గిల్ మంత్రివర్గం నిర్ణయం అమలు కాకుండా వుండవచ్చునని చెప్పబడుతున్నది.

—:o:—

బెంగుళూరులో పగటిదొంగ

రాష్ట్రమంత్రి ప్రభృతుల గృహాలలో చోరి

బెంగుళూరు, అక్టోబరు 24 : సంపన్నులు నివసించే ప్రాంతాలలో 50 భవనాలలో ఒక నీటయిన వ్యక్తి తన హస్త లాఘవాన్ని పగటిపూటే ప్రదర్శించి దొంగిలించిన కొన్ని వస్తువులను స్థానిక పోలీసు స్టేషన్‌లో ప్రదర్శించారు.

భారత్ ఎంక్రాట్రానిక్స్ సంస్థలో జూనియర్ స్టోర్ కీపర్‌గా పని చేస్తున్న నిందితుడు మైసూరు ఆర్థిక మంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే, మాజీ గవర్నర్ శ్రీ ఆర్. డి. దివాకర్, రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్, మైసూరు సంస్థానం మాజీ దివాన్ శ్రీ ఎం. ఎం. శ్రీనివాసన్ భవనాలలో తన కళను ప్రదర్శించి విదేశీ టేప్ రికార్డుల నుంచి రోట్టెలు కాల్చుకొనే విద్యుత్ పెనాల వరకు దొంగిలించాడు.

కొత్తగూడెంలో బాణసంచా దుకాణం అగ్నికి ఆహుతి

("స్వకీయ విలేఖరి")

కొత్తగూడెం, అక్టోబరు 24: ఇక్కడి స్టేషన్ రోడ్డులోని దీపావళి మందు సామానుల కొట్లలో ఒక కొట్టుకు అగ్నిప్రమాదం సంభవించింది. ఆ దుకాణం పూర్తిగా దగ్ధమైనది. మొత్తం రెండువేల రూపాయల వరకు నష్టమని అంచనా.

ఈ బాణసంచా దుకాణంలో అమ్మకం నగదు కూడా సుంటలతో ఉండిపోయినది. ప్రమాదం పెద్దదయినా ఎవరికీ అపాయం జరుగలేదు.

ఎవరో కాల్చివేసిన టపాకాయ దుకాణంలో పడటంచేత ఆ కొట్టులో సామాను పేలిపోయి పూర్తిగా తగులబడింది.

"ఆటలలో వెనుకంజ"

భారత్ సర్వతోముఖ కృషి చేయాలని ప్రధాని ఉద్బోధ

బొంబాయి, అక్టోబరు 24 : "మన దేశం అన్ని క్రీడలలోను ఆటలలోను ప్రాముఖ్యం సంపాదించాలని ఇందుకు సర్వతోముఖ కృషి జరగాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విజ్ఞప్తి చేశారు.

స్థానిక పరేల్ ప్రాంతంలో మహారాష్ట్ర కబడ్డీ సంఘం తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన ఒక సభలో మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఒలింపిక్ ఆటలను ప్రస్తావించారు. గత్యంతరం తప్ప మనదేశం మరో ఆట దేశంలోను లేకపోడం ఆమె జ్ఞాపకం చేశారు. పాఠశాల స్థాయినుంచి కూడ ఈ సమస్యను పరిష్కరించి ఆటలలో ప్రాముఖ్యతను పెంపొందింపజేయవలసిన ఆవశ్యకతను ఆమె పెచ్చరించారు.

బంగారు పతకాలు అమెరికా పైచేయి

మెక్సికోసిటీ, అక్టోబరు 24 : బంగారు, రజత, కాంస్య పతకాలలో ఆధిక్యతలవారీ దేశాలు యీ దిగువ యివ్వబడ్డాయి.

అమెరికా	35	22	24
రష్యా	15	18	16
ఫ్రాన్స్	7	1	4
తూర్పుజర్మనీ	5	4	5
హంగేరీ	4	6	9
ఆస్ట్రేలియా	4	6	4
బ్రిటన్	4	4	3
జపాన్	4	2	1
చెకోస్లావేకియా	4	1	1
పోలండ్	4	0	7
పశ్చిమజర్మనీ	3	7	7
కీన్యా	3	4	1
రుమేనియా	3	3	0
ఇటలీ	2	4	8
హాలండ్	2	3	1
ఇరాన్, స్వీడన్	2	1	2
టర్కీ	2	0	0
డెన్మార్క్	1	4	2
మెక్సికో	1	2	0
ఫిన్‌లాండ్, ఇథోపియా, యుగోస్లావియా	1	1	0
న్యూజిలాండ్	1	0	2
టునీషియా	1	0	1
బల్గేరియా	0	3	1
ఆస్ట్రేలియా	0	2	1
క్యూబా, కెనడా	0	2	0
మంగోలియా, స్విట్జర్లాండ్	0	1	3
బెల్జియం, బ్రాజిల్	0	1	1
జమైకా, నార్వే	0	1	0
అర్జెంటీనా, తైవాన్	0	0	1

పోలెండ్‌కు షూటింగ్ బంగారుపతకం లభ్యం

మెక్సికోసిటీ, అక్టోబరు 24 : ఒలింపిక్ షూటింగు పోటీలో పోలండ్‌కు చెందిన జోసెఫ్ జాపెడెస్కికి స్వర్ణపతకం లభ్యమైంది. రుమేనియాకు చెందిన రోస్కోకా రజత పతకం లభించింది.

కాంస్య పతకం ఇంకా పోటీ కొనసాగితేకాని నిర్ణయించరు.

డైవింగ్ పోటీలో చెకోస్లావేకియా గనత

మెక్సికోసిటీ, అక్టోబరు 24 : చెకోస్లావేకియాకు చెందిన శ్రీమతి పిరినాడుస్ కోవాకు స్ప్రింగ్ బోర్డ్ డైవింగ్ పోటీలో బంగారు పతకం లభ్యమైంది. రష్యాకు చెందిన యీతగత్తె నటాలియా యెబాకోవాకు ద్వితీయ స్థానం, అమెరికాకు చెందిన జాన్ పీటర్‌సన్‌కు కాంస్య పతకం లభించింది.

రైల్వే ఫుట్‌బాల్ పోటీలు

సికిందరాబాద్‌లో 28 నుంచి ప్రారంభం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 24: ఈ ఏడాది రైల్వే అంతర్మండల ఫుట్‌బాల్ టోర్నమెంటులు సికింద్రాబాద్‌లోని రైల్వే రిక్రియేషన్‌క్లబ్ మైదానంలో అక్టోబరు 28 నుంచి ప్రారంభమవుతాయి. నవంబర్ 6 దాకా జరుగుతాయి.

స్టెరిలైజేషన్ చేసుకోని వారికి ఇళ్ళు యివ్వరు

బొంబాయిలో కొత్తనిబంధన

బొంబాయి, అక్టోబరు 24 : ముగ్గురు అంతకన్నా ఎక్కువమంది పిల్లలుగల బొంబాయి నివాసులలో స్టెరిలైజేషన్ చేయించుకోని వారు, మహారాష్ట్ర హౌసింగ్ బోర్డు నుంచి వసతి సదుపాయం పొందే అర్హత కోల్పోతారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాన్ననుసరించి హౌసింగ్ బోర్డు కొత్త దరఖాస్తుదారుల విషయంలో ఈ కొత్త నిబంధనను అమలులోకి తెచ్చింది. యు. ఎన్. ...

Printed and Published to Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhinagar, Vijayawada-3 Editor: S. Sambhu Prasad Phone Vijayawada 5667 5226

3 వ వారం * విజయవాడ....శ్రీనివాస్
2 వ వారం
పాలకొల్లు....గజలక్ష్మి
బి.ఆర్.ఫిలింస్
హామరాజ్
తూర్పుకనకలర్
నేటి నుండి } విశాఖపట్టణం ... సరస్వతి
గుంటూరు ... శ్రీనివాస
ఉదయం ఆటతో


4 వ.వారం
ప్రతిమా ఫిలింస్ వారి
నేనే మొనగాళ్ళు
నిర్మాత-దర్శకుడు
ఎస్.డి.లాల్
తూర్పు జోతిపిక్చర్స్ సిడెడ్:నవభారత్ కైజాం:దివ్యదత్త మైసూరు సుధాచిత్ర

3 వ.వారం
కౌముది వారి కమనీయ చిత్రం
కలసిన మనసులు
దర్శకత్వం:K.కామేశ్వరరావు B.A./నిర్మాత:M.S.రెడ్డి
ఆంధ్ర,సిడెడ్:విజయి కంబైన్స్ * కైజాం:దివ్యదత్త